

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

శుక్రవారం
20-10-2023
పేజీలు 16

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# జీవీఎంసీలో రచ్చ రచ్చ !

### అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్ల మధ్య వాదోపవాదాలు-అన్నీ ప్రైవేట్ వ్యక్తులకే దోచిపెడతారా? -వార్డులన్నింటికీ సమ ప్రాధాన్యతనివ్వాలి-ఇది కౌన్సిలా.. రాటిఫికేషన్ కౌన్సిలా?

**విశాఖపట్నం, అక్టోబర్19 మేజర్న్యూస్:** జీవీఎంసీ పరిధిలోని ఒక లక్షా 18వేల వీధి లైట్లు. 5517సీసీఎంఎస్ బాక్సులు..5,700లైట్లు వేలగడం లేదు..చర్యలు తీసుకుంటున్నాం. ఇది ఎవరో చెప్పింది కాదు. సాక్ష్యాత్తు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ చెప్పిన గణాంకాలు. వార్డుల్లో వీధి లైట్లు వెలగడం లేదని, రాత్రయితే ప్రజాల నుంచి ఫిర్యాదులు భరించలేకపోతున్నామని, రోజూ రాత్రి వేళ ఫోన్లు ఆపుకోవాల్సి వస్తోందని జీవీఎంసీ కౌన్సిల్ లో 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు లేవనెత్తిన ప్రశ్నకు అన్నిపార్టీల కార్పొరేటర్లు తమ తమ వార్డుల్లోని సమస్యల్ని చెప్పుకొచ్చారు. కొంతమంది అధికార పార్టీ సభ్యులు అంతా బాగానే ఉందని వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినప్పటికీ ప్రతిపక్ష పార్టీల సభ్యులు అంగీకరించలేదు. దీంతో సభలో గందరగోళం చోటు చేసుకుంది. కమిషనర్ సాయికాంత్ వర్మ వివరణ ఇస్తూ అప్పట్లో ఉన్న ఏజెన్సీ ని తప్పించి బ్రీడ్జ్ అండ్ రూఫ్ కంపెనీకి అప్పగిస్తే వాళ్ళు సరిగా చేయలేకపోవడంతో వాళ్లకు నోటీసులిచ్చామని, త్వరాలో అన్ని లైట్లు వెలిగేలా చేస్తామని హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు.



మేయర్ గొలగాని హరి వెంకట హరి కుమారి అధ్యక్షతన గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇటీవల మృతి చెందిన మాజీ కార్పొరేటర్ కొల్లాబత్తుల వెంగళరావు మృతి పట్ల సభ్యులంతా కొద్దిసేపు మౌనం (మిగతా 2వ పేజీలో)

## మేయర్ పోడియాన్ని చుట్టుముట్టిన
# ప్రతిపక్ష కార్పొరేటర్లు



జీవీఎంసీ కౌన్సిల్ ప్రారం భంలోనే ప్రతిపక్ష సభ్యులు ఊగిపోయారు. నగరంలోని బిలాల్ కాలనీ, మధుర వాడ, ఈస్ట్ పాయింట్ కాలనీల్లో అధికార పార్ట్ నేతలకు లబ్ది చేకూరేలా (మిగతా 2వ పేజీలో)

## జీవీఎంసీలో తీరుపై పీవీ సురేష్ ఫైర్

**విశాఖపట్నం, అక్టోబర్19 మేజర్న్యూస్:** విశాఖలోని వైసీపీ కార్పొరేటర్ పీవీ సురేష్ జీవీఎంసీ సాక్షిగా గురువారం చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. స్వపక్షంలో విపక్షంలా వ్యవహరించి మీడియా ఎదుట అధికార వైసీపీ నేతలతో పాటు సాక్ష్యాత్తు సీఎం జగన్ తీరుపైనా ఆయన మండిపడడం తీవ్ర సంచలనం రేపింది. జీవీఎంసీ లో గురువారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సహజంగానే (మిగతా 2వ పేజీలో)

## పోక్సో కేసుల్లో నిందితులకు
# శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలి

### విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక




**విజయనగరం క్రైం, అక్టోబర్ 19, మేజర్న్యూస్:** విజయనగరం జిల్లా పోలీసు అధికారులతో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎం. దీపికఅక్టోబరు 19న జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీఎం.దీపిక మాట్లాడుతూ - పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలుపడే విధంగా దర్యాప్తు చేయాలని, సాంకేతిక ఆధారాలను,సాక్షాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. పోక్సో కేసుల్లో దర్యాప్తును క్షుణ్ణంగా చేయాలని, అవసరమైనకేసుల్లో బాధితులకు కౌన్సిలింగు నిర్వహించాలన్నారు. వివిధ పోలీసు స్టేషనుల్లో రౌడీ షీటర్లపై నమోదైన కేసుల పట్లప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఆయా కేసులను ప్రాధాన్యత కేసుల జాబితాల్లో చేర్చి, నిందితులుగా ఉన్న రౌడీ షీటర్లకున్యాయస్థానాల్లో శిక్షలు పడే విధంగా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ రోజూ విజిబుల్ పోలీసింగు చేపట్టాని, ఎం.వి. నిబంధనలు ఉల్లం ఘించిన వారిపై ఈ-చలానాలు విధిం చాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపైనా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలుచేప ట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. వైట్ కాలర్ నేరాలైన చీటింగు, నమ్మకద్రోహం కేసుల్లో దర్యాప్తుకుణ్ణంగా చేపట్టాలని, మోసాల కు పాల్పడే వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దొంగతనాలు జరగ కుండా రాత్రిపెట్రోలింగు, గస్తీని ముమ్మరం చేయాలని, ఎ.టి.ఎం. కేంద్రాలను తరుచూ తనిఖీ చేయాలని అధికారులనుఆదేశించారు. దివాళీ పండగ (మిగతా 2వ పేజీలో)

# పేదలకు అండగా ఈ ప్రభుత్వం

### శ్రీకాకుళం జిల్లాలో 15,059 మంది లబ్ధిదారులకు రూ.15.059 కోట్లు జగనన్న 'చేదోడు' జమ

### కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్




**శ్రీకాకుళం, అక్టోబర్ 19, మేజర్న్యూస్:** పేదలకు అండగా ప్రభుత్వం పనిచేయడం జరుగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు. జగనన్న చేదోడు పథకం కింద ఆర్థిక సహాయం చేసే కార్యక్రమం క్రింద రాష్ట్ర ముఖ్య మంత్రి వరుసగా నాల్గవ ఏడాది లబ్ధిదారుల ఖాతాలో వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గురువారం ముఖ్య మంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలో 3,25,020 మంది అర్హులైన రజక, నాయిబ్రాహ్మణ, దర్జీ (మిగతా 2వ పేజీలో)

## ప్రజావసరాలే లక్ష్యంగా..
# రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముందడుగు!

### విద్యా వైద్య రంగాలకు మరింత ప్రాధాన్యం

### సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్



**పార్వతీపురం, అక్టోబర్19, మేజర్న్యూస్:** ప్రజల అవసరాలే లక్ష్యంగా రాష్ట్ర సమూల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని దాంతో దేశంలో ఇతర రాష్ట్రాలు సైతం మన ప్రభుత్వ విధానాలను స్ఫూర్తిగా తీసుకోవడం అర్శించదగ్గ పరిణామం సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ఉన్నత లక్ష్యంతో సీఎం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పనులకు ఆశించదగిన (మిగతా 2వ పేజీలో)

# దమ్ముంటే 175 స్థానాల్లో పోటీ చేయండి

### -అచ్చెన్నాయుడుకు కృష్ణదాస్ సవాల్! -చంద్రబాబు అరెస్టుతో సాను భూతి కోసం టీడీపీ ఆరాటం-తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు- -అభివృద్ధి, సంక్షేమము చూసి ఓటెయ్యండి



**నరసన్నపేట, అక్టోబర్ 19 మేజర్న్యూస్:** రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చన్నకు సవాలు విసిరారు. దమ్ముంటే వచ్చే ఎన్నికలలో 175 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను నిలబెట్టాలని, కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టి సానుభూతి పొందాలని ఆలోచనతో తెలుగుదేశం పార్టీఉందని, ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. గురువారం నరసన్నపేట మండలం రావులవలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 160 స్థానాల్లో (మిగతా 2వ పేజీలో)

# దమ్ముంటే 175 స్థానాల్లో పోటీ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

గెలుస్తామని అచ్చంనాయుడు డాంబికాలు ప్రదర్శించి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని , జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవటం తెలుగుదేశం పార్టీకి సాధ్యం కాదని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ తో పొత్తులు పెట్టుకున్న తెలుగుదేశం పార్టీ ఆ నాయకుడు ప్రసంగాలలో బుర్ర తిప్పడం తప్ప ఆవేశంగా మాట్లాడటం తప్ప ఒరిగేది ఏమీ లేదని ఎద్దేవా చేశారు.తప్పు చేయడం వల్లే చంద్రబాబు జైలుకెళ్లాడని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆధారాలతో నిరూపితమైన నేరంతో జైల్లో ఉన్న చంద్రబాబు అరెస్టును ప్రజలకు చూపి సింపతి పొంది ఎన్నికల్లో గెలుస్తామని భ్రమలో తెలుగుదేశం నాయకులు ఉన్నారని అది జరగదని అన్ని సర్వేలు తేల్చి చెప్పాయని కృష్ణ దాస్ అన్నారు. తాను నాలుగు సార్లు నరసన్నపేట ఎమ్మెల్యేగా పోటీ చేసి మూడుసార్లు గెలిచానని ఒకసారి నన్ను ప్రజలు ఓడించారని,ప్రస్తుతం ఐదోసారి పోటీ చేయడం జరుగుతుందని ఇది నా చివరి ఎన్నికని, మీ అందరికీ మంచి జరిగిందని మీరు నమ్మితే ఓటు వేసి మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని, సంక్షేమము అభివృద్ధి చూసి అభ్యర్థిని ఎన్నుకోవాలని కృష్ణ దాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు వైద్య సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### పోక్సో కేసుల్లో నిందితులకు

# శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

వస్తున్న నేపథ్యంలో మందు గుండు విక్రయించే వ్యాపారులను నిబంధనలు పాటించేవిధంగా బైండోవరు చేయాలని, అక్రమ మందుగుండు విక్రయ, తయారీదారులపై కేసులు నమోదు చేయాలన్నారు.దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేసేందుకు సంబంధిత దర్యాప్తు అధికారులకు జిల్లా ఎస్పీ ఎం. దీపిక దిశా నిర్దేశం చేసారు.ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీరాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భద్రత విధులను సమర్ధవంతంగా నిర్వహించిన 2వ పట్టణ సిఐ ఎన్.హెచ్.విజయ ఆనంద్, ఎస్ఐ షేక్ శంకర్, రాజాం చోరీ కేసును చేధించుటలో సమర్ధవంతంగా పని చేసిన రాజాం ఎస్ఐ వై. రవికిరణ్, అగ్ని ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సులో ప్రయాణికులను సకాలంలో స్పందించి రక్షించిన ట్రాఫిక్ఎస్ఐ ఎ.ఎం. రాజు, హెచ్.జి. సిహెచ్.వెంకటరావు, అగ్నివీర్ బందోబస్తును సమర్ధవంతంగా నిర్వహించిన ఆర్.ఎస్.ఐ.ఎ.రామకృష్ణ, వివిధ కేసులను చేధించుటలోను, వివిధ పోలీసు విధులను సమర్ధవతంగా నిర్వహించిన 2వ పట్టణహెచ్.సి. టి.వి.ఆర్.కే.వి.ప్రసాద్, కానిస్టేబుళ్ళు ఎం. వాసు, ఎం.గణేష్, బొబ్బిలి కానిస్టేబుళ్ళు జి. శశిభూషణరావు,పి.లక్ష్మణరావు, తెర్లాం కానిస్టేబులు ఎస్.ఢిల్లీశ్వరరావు, గజపతినగరం కానిస్టేబుళ్ళు పి. సత్యన్నారాయణ, ఎస్. శ్రీహరి,ఎస్బీ కానిస్టేబులు జె.జయకృష్ణ, రాజాం కానిస్టేబుళ్ళు ఎస్. సత్యంనాయుడు, కే. సూరపు నాయుడు, హెచ్.జి. కే. రాజేంద్రలను ఎస్పీ ఎం.దీపిక అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, సెబ్ అదనపు ఎస్పీ ఎస్.వెంకటరావు, విజయనగరండిఎస్పీ ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీ పి. శ్రీధర్, ట్రాఫిక్ డిఎస్పీ డి. విశ్వనాథ్, న్యాయ సలహాదారులు వై.పరశురాం,డిసిఆర్బి సిఐ జె.మురళి, ఎస్బీ సిఐలు కే.కే.వి. విజయనాథ్, ఈ. నర్సింహమూర్తి, 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు, 2వపట్టణ సిఐ విజయ ఆనంద్, రూరల్ సిఐ టి.వి. తిరుపతిరావు, దిశ సిఐ బి. నాగేశ్వరరావు, రాజాం రూరల్ సిఐఎస్.శ్రీనివాస్, గజపతినగరం సిఐ ఎల్. అప్పలనాయుడు, సిసిఎస్ ఎం. బుచ్చిరాజు, బొబ్బిలి రూరల్ సిఐ ఎస్.తిరుమలరావు, భోగాపురం సిఐ వెంకటేశ్వరరావు, కంట్రోల్ రూం సిఐ రాజశేఖర్, ఎస్.కోట సిఐ బాల సూర్యారావు, వివిధపోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీవీఎంసీలో తీరుపై పీవీ సురేష్ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్ల మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఓ దశలో ప్రతిపక్ష పార్టీ కార్పొరేటర్లు ఏకంగా మేయర్ పోడియం వద్దకు దూసుకువెళ్లి వివిధ అంశాలపై నిరసన వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం జీవీఎంసీ 60వ వార్డు వైసీపీ కార్పొరేటర్ కౌన్సిల్ హాల్ ఎదుటే మీడియాతో మాట్లాడారు. విశాఖలో అనేక ఘోరాలు జరుగుతున్నాయని, మేయర్ సైతం దారుణ0గా వ్యవహరిస్తున్నారాని, తమకు జీరో అవర్ ఇస్తామని చెప్పి, ఆ తర్వాత ఇవ్వకుండానే ముగించేశారని మండిపడ్డారు. జీవీఎంసీ మొత్తం ఇద్దరో, ముగ్గురో చెబుతున్నట్టే నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో అభివృద్ధి శూన్యం అన్నారు. కార్పొరేటర్ కాదు కదా ఎమ్మెల్యే, మినిస్టర్ చెప్పింది కాదు, సీఎం జగన్ చెప్పిందే జరుగుతోందని వ్యాఖ్యలు చేశారు. మీరు వైసీపీ కార్పొరేటర్ గానే ఈ వ్యాఖ్యలు చేశారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా తాను ప్రజల ఓట్లతో గెలిచానని, పార్టీలతో ఏముంది, తాను ప్రజా పక్షం అంటూ ముగించారు. ఆయన వైసీపీ ప్రభుత్వ తీరుతో పాటు అధికార పార్టీ నేతల వ్యవహారంపై సురేష్ చేసిన వ్యాఖ్యలపై అక్కడున్నవారంతా ఆశ్చర్యపోయారు.

### ప్రజావసరాలే లక్ష్యంగా..

# రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముందడుగు!

(మొదటి పేజీ తరువాయి)

ఫలితాలు వస్తుండడం గర్వించదగ్గ విషయమని ఆయన పాలనలో రాష్ట్రం సుస్థిర అభివృద్ధికి దోహద పడిందని కొనియాడారు. గురువారం ఐ ఆర్ పి డబ్ల్యు ఏ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్‌బిపాలన సంస్కరణలు, మెరుగైన సేవలు అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూలంకుషంగా వివరించారు. ఆయన మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా జిల్లాల ఏర్పాటు గ్రామ వార్డు సచివాలయాలతో పాటు వాలంటీర్లు వ్యవస్థ రూపుదిద్దుతుందని అన్నారు. సీఎం చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ సేవలు ఇతర ఆలోచనలకు తావు లేకుండా ప్రతి గడప తట్టుతున్నాయని ఫలితంగా పేదలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్య వైద్య రంగాలలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయని ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష ఆలోచన మేరకు ప్రతి పేద రోగులు ఉచితంగా వైద్యాన్ని ధైర్యంగా పొందుతున్నారని గుర్తు చేశారు. విద్యా రంగంలో నాడు నేడు కార్యక్రమాలు మూలంగా ఎన్నో పాఠశాలలు అభివృద్ధికి నోచుకున్నాయని ఆంగ్ల మాధ్యమం ప్రవేశం మూలంగా కార్పొరేట్ స్థాయిలో విద్య అందుతుందని అది భవిష్యత్తు తరాలకు బంగారు బాట వేస్తుందని గుర్తు చేశారు. స్వార్థం లేకుండా సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి పథకాలను పేదలకు అందిస్తున్న నేపథ్యంలో మరింత అభివృద్ధి కోసం ప్రజలు ఆయనకు మద్దతు తెలిపే అవసరం బాధ్యత మనపై ఉందని అన్నారు. ఐ ఆర్ పి డబ్ల్యు ఏ డైరెక్టర్ బి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఎమ్మెల్యే అలజంగి జోగారావు తో కలిసి పలువురు పెద్దలు చేపట్టారు. మొదటిసారిగా పార్వతిపురం మన్యం జిల్లాకు కొమ్మినేని వచ్చిన నేపథ్యంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి లోచర్ల రమేష్ ఆయనను ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. సమావేశానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే అలజంగా జోగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మారుమూల పల్లెలకు సైతం రోడ్లు మౌలిక వసతులు కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతుండడంతో నేడు పల్లెలకు సమాచార రహదారి వ్యవస్థలు అందుబాటులోకి వచ్చి ఆయా కుటుంబాల ప్రగతికి ద్వాదపడ్డాయని అన్నారు. ముఖ్యంగా గత నాలుగున్నర ఏళ్లలో ముఖ్యమంత్రి బడుగు బలహీన పేద వర్గాలకు కేవలం అర్హత ప్రామాణికంగా ఇతరత్రా జోక్యానికి తావు లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు ప్రజలకు మరింత సేవలు అందాలని ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష జగనన్న సురక్ష కార్యక్రమాలను అమలులోకి తీసుకురావడం ద్వారా అధికారులే నేరుగా ఇంటింటికి వెళ్లి వారి అవసరాలను గుర్తించి సేవలు అందించే పరిస్థితి నోచుకుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని మాదిరి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలను అమలులోకి తీసుకువచ్చి అన్ని రంగాలలో అగ్రగాముగా దేశంలోనే నిలుస్తుండడం గర్వించదగ్గ పరిణామం తెలిపారు. పలువురు సూపర్ పాలన సంస్కరణలపై ముక్త కంఠంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వల్లి వేయడం కనిపించింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టికల్చర్ అధికారిని గిరిజ ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ గున్నేష్, ఎంఈఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

### రేఖవానిపాలేం పంచాయితీలో గెడ్డను కప్పేసి చిన్న కాలువ కట్టేసిన వైనం...



తగరపువలస అక్టోబర్ 19 మేజర్ న్యూస్. జీవీఎంసీ2వ వార్డు లో రాయప్పలెం మీదుగా రేఖవానిపాలేం వరకు నీటి గెడ్డ పారుతూ ఉంటుంది వర్షా కాలం సమయంలో ఈ వరద తాకిడి ఎక్కువగా ఉంటుంది. అలాంటి గెడ్డని అడ్డంగా కప్పేసి అమ్మేసుకుంటే ప్రకృతి వైపరీత్యాల సమయంలో వరదల వలన అటు రాయప్పాలెం ప్రజలు ఇటు రేఖవానిపాలెం ప్రజలు చాలా ఇబ్బందులు పడక తప్పదు. నీరు ఇళ్లల్లోకి వచ్చే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గెడ్డని కప్పెస్తున్న సరే రేఖవానిపాలేం పంచాయితీ సర్పంచ్ సమ్మిడి శ్రీను ఇటు పంచాయితీ ప్రజలను అటు రాయప్పలేం స్థానికులను పిలిచి ఈ సమస్య పై పరిష్కారం కోసం ప్రయత్నించకుండా ఉండటాన్ని స్థానికులు విమర్శించడమే కాకుండా ఇలా స్తబ్దుగా ఉండటానికి ఎంత తీసుకున్నారో అని ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే గారిని రెండో వార్డు మరియు రేఖవనిపాలెం ప్రజలు స్థానిక నాయకులు కలిసి ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కోరతామన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సహాయాన్ని సాయాన్ని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో నేడు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. చేదోడు క్రింద ప్రతి ఏడాది 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో 6,393 మంది రజక లబ్ధిదారులు, 2,710 మంది నాయిబ్రాహ్మణులు, 5,956 మంది దర్జీ లబ్ధిదారులకు మొత్తం రూ. 15.059 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి వర్యులు బటన్ నొక్కి జమ చేయనున్నారన్నారు. ఇందులో భాగంగా ఆమదాలవలస నియోజకవర్గంలో 2,094 మంది, ఎచ్చెర్ల నియోజకవర్గంలో 2,210 మంది, ఇచ్ఛాపురంలో 1,610 మంది, నరసన్నపేటలో 2,172 మంది, పలాసలో 1,340 మంది, పాతపట్నంలో 1,590 మంది, శ్రీకాకుళంలో 2,235 మంది, టెక్కలి లో 1,808 మంది లబ్ధిదారులు ఉన్నట్లు ఆయన చెప్పారు.కార్యక్రమంలో జిల్లాకు చెందిన నాయి బ్రాహ్మణ లబ్దిదారులు పి. రామకృష్ణ, కొయ్యాపు పోలోడు, దర్జీ లబ్దిదారులు వై ఆదిలక్ష్మి,టి పాపారావు, ఎన్ సుకన్య, రజక లబ్దిదారులు ఎస్.రాజేష్, ఎస్. గీత, గౌరి మాట్లాడుతూ రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ల జీవితాల్లో మార్పు రావాలని, వారు మిగతా ప్రపంచంతో పోటీపడి ఎదగాలని వారికి చేదోడునిస్తూ వారికి అండగా నిలవాలన్నదే లక్ష్యం అని,నవరత్నాల ద్వారా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించే ఘనత గౌరవ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే దక్కిదాన్నారు.సంవత్సరానికి రూ 10 వేలు చప్పున గత మూడు సంవత్సరాల నుండి జగనన్న చేదోడు పథకం ద్వారా అందుకోవడం జరుగుతుందని తద్వారా తమ వృత్తుల అభివృద్ధికి చాలా దోహదపడ్డాయాని. చేదోడు డబ్బులతో తాము నిర్వహిస్తున్న షాపులకు కొంత మదుపు పెట్టి వ్యాపారం అభివృద్ధికి సహకారం లభించిందన్నారు. ప్రతి ఒక్కరి అభ్యున్నతే తన లక్ష్యంగా నిరంతరం పలు పథకాలు అందించే ఇటువంటి ముఖ్య మంత్రి తమకు కావలని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నమూనా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, పొందర కూరాకుల కార్పొరేషన్ చైర్ పర్సన్ రాజాపు హైమావతి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గంగు శారద, శ్రీశైన దేవ్, పోలినేటి కార్పొరేషన్ చైర్మన్ గంగు శారద, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.గడ్డెమ్మ, రజక, నాయి బ్రాహ్మణ, టైలర్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

### మేయర్ పోడియాన్ని చుట్టుముట్టిన

# ప్రతిపక్ష కార్పొరేటర్లు

(మొదటి పేజీ తరువాయి)

జీవీఎంసీ రూ.3500కోట్ల మేర టీడీఆర్ పేరిట కుంభకోణం జరిగిందని టీడీపీ, జనసేన కార్పొరేటర్లు ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ లో ప్రతిపక్ష కార్పొరేటర్లు మేయర్ ను పోడియాన్ని చుట్టుముట్టారు. అజెండాలో పెట్టకుండా, కౌన్సిల్ ఆమోదం లేకుండా భారీ ఎత్తున టీడీఆర్ లు జారీ చేసేస్తున్నారని, వాటి వివరాలు తక్షణమే అందజేయాలని పట్టుబట్టారు. ప్లకార్డులు పట్టుకుని నినదించారు. టీడీపీ ఫ్లోర్, జనసేన, బీజేపీ ఫ్లోర్ లీడర్ల ఆధ్వర్యంలో సభ్యులు పెద్ద ఎత్తున చర్చకు డిమాండ్ చేశారు. జీరో అవర్ లో అవన్నీ మాట్లాడుకుందామని అధికార వైసీపీ కార్పొరేటర్లు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా విపక్షాలు ఊరుకోలేదు. దీంతో కమిషనర్ సాయికాంత్ వర్మ స్పందించి ఇప్పటివరకు జారీ చేసిన టీడీఆర్ వివరాల్ని వెంటనే సభ్యులకు అందజేయాలని, అవసరమైతే అత్యవసర సమావేశం నిర్వహించాలని మేయర్ ఆదేశించడంతో ప్రతిపక్ష సభ్యులు శాంతించారు.

# నాగూరులో ఘనంగా కుంకుమ పూజలు

గరుగుబిల్లి,అక్టోబర్ 19,మేజర్ న్యూస్: శ్రీనవ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగముగా గురువారంమహా చండి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భముగామండల పరిధిలోని నాగూరు గ్రామములో కుంకుమ పూజలుతోపాటు చండీహోమమును ఘనంగా నిర్వహించారు. కుంకుమ పూజలు,చండీహోమముకార్యక్రమంలో భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. శ్రీ నవ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగముగా పూజా కార్యక్రమాలను దేవి ఉపాసకులు పన్నీరు పుండరీగురుస్వామిఆధ్వర్యంలో జరుగుతున్నాయి. అదేవిధంగా గురువారం నిర్వహించిన కుంకుమ పూజలు మరియు చండీ హోమము పూజా కార్యక్రమాల్లో గ్రామపంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీషా,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కురిమినాయుడు, కేతిరెడ్డి అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి కంట కన్నీరు మళ్ళీ రాకుండా ఉండాలంటే జగనే మళ్ళీ సీఎం కావాలి

## - డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు



దేవరాపల్లి /చీడికాడ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ : వాలంటీర్ లు చేసే సేవ కార్యక్రమాలు గొప్పవని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు.చీడికాడ మండలంలోని జైతవరం గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో మంత్రి బూడి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో నాయకులు, ప్రజలను నిలువున దోచేశారని, పింఛన్లు మొదలు ఏది కావాలన్నా లంచాలు తినే పరిస్థితి ఉండేదని, జగన్ సిఎం అయ్యాక అలాంటి రోజులకు కాలం చెల్లి తెల్లవారు జామునే పోటాపోటీగా వాలంటీర్లు గ్రామ స్థాయి నుంచి శాసనసభ్యులు చొరవ లేకుండానే అందిస్తున్నారని, ఏ అవసరం వచ్చినా గ్రామాల్లో ప్రజలకు ఎమ్మెల్యే కన్న ముందుగా వాలంటీర్ గుర్తు వచ్చే విధంగా వారి సేవలు ఉన్నాయని మంత్రి తెలిపారు. మాడుగులపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి ఉందని, అందుకే అభివృద్ధికి అవసరమైన ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ పదవి ఇచ్చి వన్నె తెచ్చారని జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లే అనురాధ అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మరియు విశాఖ జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఈర్లే అనురాధ, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు యర్రా అప్పారావు ,మాడుగుల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఉరుకూటి అప్పారావు,చీడికాడ మండల పరిషత్ అధ్యక్షురాలు కురచా జయమ్మ నారాయణమూర్తి, చీడికాడ మండల జెడ్పీటీసీ లాలం శారద జానకీరామ్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నంరాజు సతీష్ వర్మ,చీడికాడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లవిల్లి రాజబాబు, చీడికాడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు గోల్లవిల్లి స్వామినాయుడు,చీడికాడ మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లే చైతన్య,చీడికాడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కురచా కుమారి,చీడికాడ మండల పరిషత్ ఉపాధ్యక్షులు, ధర్మిసెట్టి స్వాతి కొండబాబు, కిముదు చిన్నమ్మలు, కోపరిటివ్ అధ్యక్షులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు,సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వాలెంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రిఉజ్వలయోజన కింద ఉచితగ్యాస్ కనెక్షన్లు

**ఇంతవరకుగ్యాస్ కనెక్షన్ లేని వారుఈపథకమును వినియోగించుకోవాలి...**
**పార్వతీపురం హెచ్ పిగ్యాస్ డీలర్ సాయికిరణ్ వెల్లడి**

గరుగుబిల్లి,అక్టోబర్ 19,మేజర్ న్యూస్: ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఇంతవరకు గ్యాస్ కనెక్షన్ లేనివారికి ఉచితముగావంట గ్యాస్ కనెక్షన్ఇవ్వడంజరుగుతుందని పార్వతీపురం హెచ్ పిగ్యాస్ డీలర్ పెంటపాటిసూర్యారావు,పెంటపాటి సాయికిరణ్ లుతెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క గ్యాస్ కనెక్షన్ కోసం రెండువేల నాలుగు వందల యాభై రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈమేరకు గ్యాస్ కనెక్షన్ కావలసినవారు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందజేయాల్సి ఉందని చెప్పారు. రేషన్ కార్డు తో పాటు రేషన్ కార్డులో ఉన్న అందరి ఆధార్ కార్డులను సమర్పించాల్సి ఉందన్నారు. అదే విధంగా గ్యాస్ కనెక్షన్ కావలసినవారుబ్యాంకు పాసు బుక్కు,నాలుగుపాస్ ఫోటోలు కుల ధ్రువీకరణ పత్రంతో పాటుఆధార్ కార్డు లింక్ అయినమొబైల్ నెంబర్ అందజేయాల్సి ఉందని ఈ సందర్భంగా హెచ్.పీ గ్యాస్ డీలర్ సూర్యారావు,సాయికిరణ్ లుపేర్కొన్నారు.

# భవానీల ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన



గరుగుబిల్లి,అక్టోబర్19,మేజర్ న్యూస్:మండలపరిధిలోని రావివలస గ్రామంలోని శ్రీ సంతోషీమాతఆలయంలో నిర్వహిస్తున్నదుర్గాదేవిశరన్నవరాత్రిమహోత్సవాలలో భాగముగాభారీ అన్నసమారాధన కార్యక్రమమును నిర్వహించారు.ఈమేరకు దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగాశ్రీ సంతోష మాత ఆలయంలో భవానిమాలలు వేసుకున్న భవానీల ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్స వంలో భాగముగా పూజా కార్యక్రమాలుఆలయ ప్రధాన అర్చకులుబ్రహ్మ శ్రీతామం ˘పల్లివెంకటలక్ష్మీనరసింహామూర్తిశర్మ ఆధ్వ ర్యంలో జరుగుతున్నాయి.పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహిస్తున్నారు. శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులుఅధిక సంఖ్యలోపాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రవాణా అధికారి



దేవరాపల్లి, అక్టోబర్ 19,. మేజర్ న్యూస్ : మన్యం జిల్లా సాలూరు కు చెందిన జి.మనోహర్ గ్రూప్ 1 పరీక్షల్లో అర్హత సాధించి అనకాపల్లి జిల్లా రవాణా అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు.పలు రవాణా భద్రత అంశాలపై ఇరువు చర్చించుకున్నారు. అయన వెంట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.వి.ప్రకాష్ ఉన్నారు.

# 2వ వార్డులో భారీ అన్నసమారాధన



తగరపువలస అక్టోబర్ 19 మేజర్ న్యూస్...భీమిలీ జోన్ జీవీఎంసీ 2వ వార్డ్ స్థానిక సత్యనారాయణ పేట వీధిలో, శ్రీ దుర్గా దేవి నవరాత్రులు సందర్భంగా శివ గణేష్ యూత్ అధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్ర ˘మం నిర్వహించడం జరిగింది.ఈ యెక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి జోన్ ఎస్ఐ గంటా హరీష్, మరియు ట్రాఫిక్ ఎస్ఐ చిరంజీవి చేతులు మీదగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యులు కొప్పుల రమేష్, జీవీఎంసీ 2వ వార్డ్ అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, రాష్ట్ర శిష్ట కరణాలు మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి,సీనియర్ నాయకులు బింగి హరికిరణ్ రెడ్డి,సరగడ శివ అంజనేయ రెడ్డి,తెడ్లాపు అప్పల రాజు, సత్యనారాయణ స్వామీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సరగడ నాగిరెడ్డి, చెట్ల ఎల్లయ్య రెడ్డి,దేక్కతి శ్రీనివాస్ రెడ్డి,దుంప ఈశ్వర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు...

# జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం



దేవరాపల్లి, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :మండలంలో కలిగొట్ల గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను, అందిస్తున్న మందుల వివరాలు, వైద్య పరీక్ష కేంద్రాలను, రోగి తాలుఖు వివరాల నమోదు కేంద్రాలను మంత్రి బూడి ముత్యాలనాయుడు పరిశీలించారు. వైద్య సేవల నిమిత్తం శిబిరాలను వచ్చిన వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు . గ్రామస్థులందరికీ వైద్యాధికారులు అంకిత భావంతో సేవ చేసి ప్రభుత్వ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, వైసీపీ మండల అధ్యక్షులు బూరె బాబురావు, సర్పంచ్ సుధారాణి, ఎంపీటీసీ అర్.లక్ష్మి వైద్యాధికారులు లో పాల్గొన్నారు.

# జీవీఎంసీలో రచ్చ రచ్చ !

(మొదటి పేజీ తరువాయి)

పాటించారు. నగరంలో ఇటీవల అధికారపార్టీ నేతలకు లబ్ది చేకూర్చేలా టీడీఆర్ లు జారీ చేసేస్తున్నారని, కనీసం ప్రజాభిప్రాయం లేకుండా మధురవాడ, ఈస్ట్ పాయింట్ కాలనీ, బిలాల్ కాలనీ ప్రాంతాల్లో రూ.3,500కోట్ల మొత్తంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని విపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి.

**ఒకే చోట రూ.10కోట్ల ఖర్చుతో రోడ్డులా!**

భీమిలి నియోజకవర్గం 4వ వార్డు పరిధిలో ఒకే చోట రూ.10కోట్ల మేర ఖర్చు చేసి రోడ్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చేందుకు కౌన్సిల్ లో ఆమోదం తెలపడంపై 22వ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అభ్యంతరం తెలిపారు. అధికార పార్టీ నేత బంధువు నిర్మిస్తున్న లే అవుట్ కు లబ్ది చేకూర్చేందుకే ఒకేసారి ఇంత మొత్తం ఖర్చు చేస్తున్నారని ఇతర పార్టీల సభ్యులు కూడా మండిపడ్డారు. కనీసం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రతిపాదన కూడా లేకుండానే డబ్బు ఖర్చుకు సిద్ధం కావడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో స్థానిక ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు వివరణ ఇస్తూ నగరాభివృద్ధి అక్కర్లేదా అని అడిగారు. విశాఖ పాలనా రాజధాని కావస్తుండడంతో అన్నీ అభివృద్ధి కావాలన్నారు. అదే విధంగా రానున్న మూడు నెలల్లో అన్ని వార్డుల్లోని శ్మశాన వాటికల్ని పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. అదే విధంగా అవసరం లేని చోట నిధుల ఖర్చు తగ్గించి తప్పనిసరి చోట్ల అభివృద్ధికి ముందుకు వస్తున్నామని చీఫ్ ఇంజినీర్ రవికృష్ణమ రాజు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో టీడీపీ సభ్యులు గంధం శ్రీనివాసరవు, పల్లా శ్రీనివాసరావు, పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నివార్డుల్లోనూ సమానంగా అభివృద్ధి చేయాలన్నారు. గాజువాక లో స్టేడియం పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు.

**ఉద్యోగాల భర్తీ ఏ విధంగా చేస్తారు?**

నీటి సరఫరా విభాగంతో పాటు పలు విభాగాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగాల భర్తీకి ఏర్పాట్లు చేస్తున్నట్టు సీతం రవి చెప్పగా సీపీఐ, సీపీఎం కార్పొరేటర్లు స్టాలిన్, డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ కరోనా సమయంలో మృతి చెందిన వారి కుటుంబాల్ని పట్టించుకోకుండా కొత్త పోస్టుల్ని భర్తీ చేయడం సబబు కాదన్నారు. అందుకు టీడీపీ సభ్యులు కూడా జత కలిశారు. 900మంది ఉద్యోగాలు జీవో 7 కింద రూ.18,500 జీతం చొప్పున న్యాయం చేయాలని, 600మంది అన్యాయానికి గురి కాకుండా చూడాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో అజెండాలో లేకపోయినా, విస్తరణలో పరిహారం చెల్లించకుండా ఏరియా డెవలప్ మెంట్ పేరిట పనులకు ముందుకు వెళ్తే ఊరుకునేది లేదని ప్రతిపక్ష కార్పొరేటర్లు హెచ్చరించారు. ఇంత జరుగుతున్నా అవేమీ పట్టించుకోకుండా అన్ని అంశాల్నీ వరసగా ఆమోదించు కుంటూ వెళ్లిపోవడంతో విపక్ష టీడీపీ సభ్యులు చెవిలో పూలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళనకు దిగారు.

**రాటిఫికేషన్ మీటింగ్ లా ఉంది**

జీవీఎంసీ కౌన్సిల్ రాటిఫికేషన్ మీటింగ్ లా తయారైందని సీపీఐ కార్పొరేటర్ స్టాలిన్ ధ్వజమెత్తారు..అన్ని అంశాలు రాటిఫికేషన్ అంటూ చెప్పడంపై నిలదీశారు. ఈ క్రమంలో భోజనాల తర్వాత బిలాల్ కాలనీ అభివృద్ధి అంశం వచ్చేసరికి ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి. నగరంలోని మిగతా మురికి వాడల్ని అలాగే వదిలేసి ఒక్క 14వ వార్డులో మాత్రమే మురికి వాడ అంటూ ముందుకు రావడం వెనుక వైసీపీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. టీడీఆర్ లు భారీ మొత్తంలో జారీ చేసేందుకే అప్పటికప్పుడు అలా చేస్తున్నారని విమర్శించారు. దీంతో అధికార, విపక్ష పార్టీ సభ్యుల మధ్య మళ్లీ వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. అభివృద్దే అజెండాగా పని చేసుకు పోతున్నామని అధికారులం చెప్పడంతో కాస్త వెనక్కి తగ్గారు. ఎమ్మెల్సీ వంశీ కృష్ణ మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యుల అనుమానాల్ని నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని, సీఎం జగన్ ఆధ్వర్యంలో ఈ నగరం మరింత అభివృద్ధి కానుందని తెలిపారు. కమిషనర్, మేయర్ కూడా వివరణ ఇచ్చారు. అదే విధంగా జీరో అవర్ కావాలా..అజెండా కావాలా అని అడగ్గా కౌన్సిల్ ను పక్కదోవ పట్టిస్తున్నారు అంటూ అధికార పార్టీ సభ్యులు చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

# పంచకర్లను కలిసిన మాడుగుల జనసేన నాయకులు

దేవరాపల్లి, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ : ఉమ్మడి విశాఖ ( రూరల్) జనసేన పార్టీ అధ్యక్షులుగా నియమితులైన పంచకర్ల రమేష్ బాబుని మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ, నాలుగు మండలాల ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు . సుదీర్ఘ రాజకీయ అనుభవం వివిధ పార్టీల్లో జిల్లా అధ్యక్ష పదవి చేసిన పని తీరు, జనసేన పార్టీకి చాలా ఉపయోగపడతాయని రాయపురెడ్డి కృష్ణ అన్నారు. అనంతరం చీడికాడ మండలం బైలపూడి వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి సంతోష్ స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గట్టా రామారావు , జీవీ మూర్తి, గొర్రు పోటు రామ్మూర్తి నాయుడు , సత్యనారాయణ, రామకృష్ణ గుమ్మడి సంతోష్,యాళ్ల ప్రసాద్, చుక్కపల్లి కృష్ణ, కేమిశెట్టి గణేష్,బంటు నాగరాజు, తాటికొండ రామకృష్ణ, గుమ్మాల నానాజీ, సత్యం నాయుడు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష

**జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శంబంగి**

బొబ్బిలి,అక్టోబర్19(మేజర్న్యూస్):గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకే



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు అన్నారు. గురువారం ఉదయం బొబ్బిలి మండలం కలవరాయి గ్రామంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలలో ఆరోగ్య ప్రదాతగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఆరోగ్య సురక్ష ద్వారా సుమారు ఏడు రకాల సేవలకు ఉచితంగా వైద్యం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనారోగ్య భార్యను పడినవారు ఈ ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొత్స నటరాజ్,ఎంపీటీసీ పాటూరి సింహాచలం, ఎంపీడీఓ రవికుమార్, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సందర్శించిన చైర్మన్

బొబ్బిలి: అక్టోబర్ 19(మేజర్ న్యూస్)బొబ్బిలి పట్టణం 4,29 వార్డ్ ల్లలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేసేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, 4వ వార్డ్ కౌన్సిలర్ పందిరపల్లి అమ్మనమ్మ, పట్టణ జే.సి.స్ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, 28వ వార్డ్ కౌన్సిలర్ పాలవలస ఉమాశంకర్,టిఎల్ఎఫ్ అధ్యక్షులు తూముల రాణి, మున్సిపల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష

**ఎంపీపీ కళ్యాణి**



పూసపాటిరేగ: గ్రామాల్లో ఉన్న వారంతా ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అందరూ ఆరోగ్యవంతులుగా ఉండేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ మహంతి కళ్యాణి అన్నారు. మండలంలోని పతివాడ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ మహంతి కళ్యాణి లాంఛనంగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళ్యాణి మాట్లాడుతూ గతంలో ఏ ఒక్క ఆరోగ్య సమస్య తలెత్తిన వైద్యం చేయించుకునేందుకు ఎంతో ఇబ్బంది పడే వారిని, వైద్యానికి డబ్బు ఉంటే కానీ వైద్య సేవలో అందేవి జగన్ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించిందని, ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ఏడు రకాల వైద్య పరీక్షలతో పాటు రోగాలకు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందించడం వలన అందరికీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు అయిందన్నారు. అంతకుముందు వైద్య శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను ఎంపీపీ కళ్యాణి పరిశీలించారు. పౌష్టికాహార శిబిరాన్ని కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను, కంటి అద్దాలను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జే సి ఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, మండల వైస్ ఎంపీపీ చంటి రాజు, తాసిల్దార్ భాస్కరరావు, ఎంపీడీవో రాధిక, సర్పంచ్ పైడి రాము, నాయకులు నారాయణరావు, సూరిబాబు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కనుసన్నల్లోనే నకిలీ పట్టాలపై సర్వే

**–సర్వే టీంలు వెనకాలే అధికార పార్టీ సభ్యులు**
**–సీపీఐ ఆరోపణ**

బొబ్బిలి, అక్టోబర్ 19, మేజర్న్యూస్: బొబ్బిలి పట్టణంలో గల ఇందిరమ్మ కాలనీలో ప్రస్తుతం నిర్వహిస్తున్నటువంటి బినామీ ఇళ్ల పట్టాలు మరియు అక్రమ కట్టడాలపై రెవెన్యూ యంత్రాంగం చేపడుతున్నటువంటి సర్వే అధికార పార్టీ నాయకుల కను సన్నల్లోనే జరుగుతుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఓమ్మి రమణ అన్నారు. గురువారం పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న నకిలీ పట్టాల వ్యవహారం బయటపడాలంటే ముందుగా ఎమ్మార్వో ఆఫీస్లో ఉన్నటువంటి ఇందిరమ్మ కాలనీ కి సంబంధించి రికార్డును బయటకు తీరాలని చెప్పారు. ఈ బినామీ పట్టాలకు మూల సూత్రధారులైన అప్పటి ఎమ్మార్వో మరియు ప్రస్తుత వీఆర్వో ల పై విచారణ చేస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని తెలిపారు. ఇందిరమ్మ కాలనీలో స్థానికేతరులకు కూడా పట్టాలు ఇచ్చి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారని అన్నారు. ఇందిరమ్మ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ఇళ్ల పట్టాలను మంజూరు చేశారన్నారు. వాటి పైన కూడా ప్రస్తుత రెవెన్యూ



యంత్రాంగం దృష్టి సారించాలన్నారు.అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలకకుండా పకడ్బందీగా సర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ కూడా ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు స్థలం కంటే అదనంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు చేపట్టారని వాటిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూఅధికారుల తో పాటు ఎమ్మెల్యేకు తెలియకుండా ఎమ్మెల్యే అనుచరులమంటూ తిరుగుతున్న కొందరు (పాలకపక్ష)వైసీపీ నేతలుఓ ప్రక్క సర్వే జరుగు తుంటే రెండవ వైపు అయిన రైల్వే పట్టాల ప్రక్కన దందాలకు,ఆక్రమణలకు పాల్పడుతున్న చోటా నాయకులు ఎక్కువయ్యారని. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గారు గ్రహించాలని చెప్పారు. ఎంఎల్ఏ పేరు చెబుతూ రెవెన్యూ అధికారుల సర్వే బృంధం తో తిరుగుతున్న కొంత మంది చోటా వైసీపీ నేతలు ఇదే అదునుగా సర్వే అధికారులపై ప్రభావం చూపిస్తు సర్వే చేస్తున్న అధికారులపై ఒత్తిడి పెంచుతున్నారని అన్నారు. ఇకనైనా రెవెన్యూ యంత్రాంగం ఎటువంటి రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా సర్వే చేసి. ఏదైతే ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో వాటిపై ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ఇంతవరకు రెవెన్యూ యంత్రాంగం సర్వే చేసిన వివరాలను పత్రికా ముఖంగా ప్రజానీకానికి తెలియజేయాలని కోరారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బి సింహాచలం పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 660 మందికి తనిఖీ

బాడంగి,అక్టోబర్19 మేజర్న్యూస్:మండలంలో గల గొల్లాది గ్రామంలో గురువారం ఎంపీపీ భోగి గౌరీ అధ్యక్షతన ఎంపీడీవో ఆంజనేయులు టీం ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ శిబిరంలో 660 మందికి వైద్యులు తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేసిందని ప్రతి ఒక్కరూ దీనిని మండలంలో



సద్వినియోగం చేసుకోని ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు ఈ కార్యక్ర మంలో వారి తోపాటు జడ్పిటిసి పెద్దింటి రామారావు వైస్ ఎంపీపీ బి రమేష్ నాయుడు ఆ గ్రామ ప్రజాప్రతినిధులు అధికారులు వైద్యులు అంగనవాడి సిబ్బంది వర్కర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## ఈ ఓ పి ఆర్ డి కి సత్కారం



నెల్లిమర్ల,అక్టోబర్19(మేజర్న్యూస్):బదిలీ గ్రామీణాభివృద్ధి అధికారికి సత్కారం జరిగింది.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ జి.రామారావు ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన ఈ ఓ పి ఆర్ డి హెచ్. భానోజీ రావుని పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా ఎంపిడిఓ రామారావు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ తప్పని సరిగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఓ పుష్ప,కార్యదర్శులు వై. రమణ, కె. రాంజీ రావు, సిబ్బంది పాల్గొన్నారు.



## తూటి కాడ కషాయంతో దోమపోటు నివారణ

బాడంగి. అక్టోబర్ 19. మేజర్ న్యూస్:మండలంలో గల వీర సాగరం క్లస్టర్ పరిధిలోని కోడూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది క్లస్టర్ ఇన్చార్జి ఎల్ వన్ వై ఈశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఆ గ్రామ రైతు బి సన్యాసి నాయుడు ఇంటిదగ్గర తూటి కాడ కషాయం తయారు పై ఆ గ్రామ రైతులకు అవగాహన కల్పించారు ఈ కషాయం వల్ల దోమపోటు నివారణ జరుగుతుందని ప్రతి రైతు తూటి కాడ కషాయం తయారు చేసుకొని వరి మొదల్లో కొట్టాడం ద్వారా ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వలన వచ్చే దోమపోటును పూర్తిగా నివారించవచ్చునని ఆయన రైతులకు తెలిపారుఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సన్యాసి నాయుడు ఐ సి ఆర్ పి లు రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు ఆ టల పోటీలు

తెర్లాం,అక్టోబర్19(మేజర్న్యూస్) స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి గురువారం నిర్వహించారు .ఈ పోటీలో ఏర్పాటు వలన పిల్లలలో ఉత్సాహం ఉత్తేజ %శీ% కలుగుతాయని క్రీడలు పట్ల ఆసక్తి ఏర్పడుతుందని ఆయన ఈ విధంగా చర్యలు చేపట్టడం హర్షదాయకం ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పిల్లల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని



త ద్వారా వారిలో పట్టుదల పెరిగి ఏదైనా సాధించవచ్చునని ఆలోచన కలుగుతుందని ఆయన తమ ఆశాభా వాన్ని వ్యక్తం చేయడం సంతోషదాయకం. ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి వచ్చి గంట పాటు మనసుని పుస్తకాల పట్ల కేంద్రీకరించి ఆలోచనలు మారడానికి గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తన మనసులో మాట ప్రకటించారు. ఏది ఎలా ఉన్నా గ్రంథాలయంలో చక్కని విజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని అనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

## సాయిబాబా మందిరం మహా అన్నదానం

రామభద్రపురం(మేజర్న్యూస్):మండల కేంద్రంలో షిరిడి సాయిబాబా ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ చైర్మన్ ఎంపి పి చొక్కాపు లక్ష్మణరావు అన్నారు ఉదయం 6 గంటల నుంచి బాబా వారికి పాలాభిషేకం నిర్వహించారు ఉదయం 6:00 నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నట్లు పురో పురో హితులు సత్యనారాయణ మహిళలతో పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహానదాన కార్యక్రమం నిర్వహిం చారు సుమారు 1500 మందికి అన్నదాని కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు కటిక చెన్నారావు సెరాప్ సింహాచలం గొర్ల అప్పలనాయుడు దాసర శ్రీను అధిక సంఖ్యలో



## పాలకొల్లు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



పాలకొండ (మేజర్ న్యూస్) ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ కోట దుర్గమ్మ నవరాత్రులు సందర్భంగా సీనియర్ క్రీడాకారులు ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ కబడ్డీ పోటీలను మాజీ నగర పంచాయతీ అధ్యక్షుడు పల్ల కొండల రావు ప్రారంభించారు. పాలకొండ డీఎస్పీ కృష్ణారావు,పట్టణ వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు వేలమల మన్మధరావు లు కబడ్డీ ప్లేయర్ ను పరిచయం చేసుకున్నారు. ఈపోటీల్లో 36టీమ్లు పాల్గొన్నాయి,ఈ కార్యక్రమంలో కబడ్డీ ప్లేయర్లు , వీటిలో పట్నం ప్రముఖులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

కురుపాం,అక్టోబర్19(మేజర్న్యూస్)కురుపాం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి అయిన ఎన్ ప్రేమ్ కుమార్ సందర్శించారు సందర్శన



అనంతరం నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు %ూజూూూ% (స్టేట్ ఎడ్యుకేషన్ అస్సెస్మెంట్ సర్వే) నవంబర్ 3 న జరుగుతుందని దానికి సంబంధించి రివ్యూ చేయడం జరిగింది. కురుపాం మండలంలో 21 స్కూల్స్ లో 3వ,6వ,9వ తరగతి విద్యార్థు లకు ఈసర్వే జరుగుతాయని. సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఎన్ సత్యనారాయణ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు టి శంకర్రావు సి ఆర్ పి నరేష్ ఎం ఐ ఎస్ ఎల్డీఏలు పాల్గొన్నారు.

## భానుడు భగభగ పంటలు మలమల

### రైతులు విలవిలా

బాడంగి,అక్టోబర్ 19. మేజర్ న్యూస్:మండలంలో సుమారుగా నెల రోజుల నుండి వరుణుడు కరుణించకపోవడంతో భానుడు భగభగ మనే ఎండలతో వర్షాధారం తో పండించే పంట భూములలో పండే పంటలన్నీ మలమల మాడిపోతున్నాయి దీంతో రైతులంతా చేతికందే పంట కలలేదేటి మలమల మాడిపోవడంతో రైతులు వేలవేలలాడుతున్నారు మండలంలో సుమారుగా 80 శాతం భూముల్లో వరసాధారంతోనేరైతులు పంటలు పండిస్తున్నారు ఇప్పుడు మండలంలో వర్షాభావ పరిస్థితుల వలన చేతికందే ఈ పంటలన్నీ కళ్ళు ఎదుటే ఎండకు ఎండిపోతుండడం వలన అది చూసి రైతు కన్నీరు కారుస్తూ ఉన్నాడు నాలుగు రోజుల్లో వర్షం పడకపోతే పంటలన్నీ నాశనం అయిపోతాయని రైతులు లబోదిబోమంటున్నారు వరి పంట పొట్ట మీద ఉన్నది ఇప్పుడు గాని వర్షం పడకపోతే ఇంతవరకు రైతులు బ్యాంకు లోన ప్రైవేటు వ్యక్తులు వద్ద వడ్డీకి అప్పుచేసి పంట పొలాల్లో పెట్టిన పెట్టుబడి అంతా మట్టి పాలు అయిపోతది ఏమో అని రైతులంతా దిగులుతో వర్షం కోసం ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు.



## జిల్లాలో 9522 మంది లబ్దిదారులకు

# 9.522 కోట్లు జగనన్న చేదోడు నిధులు జమ

పార్వతీపురం,అక్టోబరు19: జిల్లాలో 9522 మంది లబ్దిదారులకు 9.522 కోట్ల రూపాయలు జగనన్న చేదోడు నాలుగవ విడత నిధులు పంపిణీ చేసినట్లు జాయింటు కలెక్టరు ఆర్.గోవిందరావు తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో జరిగిన జగనన్న చోదోడు జిల్లా స్థాయి నిధులు పంపిణీ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు పాల్గొని లబ్దిదారులకు చెక్కును అందజేసి నిధులు విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా ఎదగడానికి, షాపులున్న రజకులు, షాపులున్న నాయీ బ్రాహ్మణులు మరియు టైలరింగ్ వృత్తి చేయు షాపులున్న అన్ని కులముల వారికి సంవత్సరానికి పదివేలరూపాయలు చొప్పున, ఐదు సంవత్సంములకు యాబది వేలరూపాయలు అందిస్తున్న పథకంలో భాగంగా జిల్లాలో నాలుగవ విడతగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి 2969 రజకులకు 2.969 కోట్లరూపాయలు,1090 నాయీ బ్రాహ్మణులకు 1.090 కోట్ల రూపాయలు, 5463 టైలరింగు వృత్తి లబ్దిదారులకు 5.463 కోట్లరూపాయల చొప్పున మొత్తం 9522 మంది



లబ్దిదారులకు 9.522 కోట్ల రూపాయలు నిధులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. టిడ్కో చైర్మన్ జె. ప్రసన్నకుమార్ మాట్లాడూతూ ప్రభుత్వం పేదలను ఆదుకొనుటకు అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, అందులో వెనుకబడిన కులాల అభివృద్ధికి, వారికి ఆర్థిక ఉన్నతికి అధికప్రాధాన్యమిస్తూ చేదోడుగా నిధులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మూడు విడతలలో జిల్లాలో 8266 రజకులకు 826.60 లక్షల రూపాయలు, 3209 నాయీ బ్రాహ్మణులకు 320.90 లక్షల రూపాయలు, 10729 టైలరింగు వృత్తి లబ్దిదారులకు 1072.90 లక్షల రూపాయల చొప్పున మొత్తం 22204 మంది లబ్దిదారులకు 2220.40 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషను చైర్మన్ ఆర్.రమాదేవి, తూర్పుకాపు డైరెక్టరు మజ్జి నాగమణి, కళింగ వైశ్య కార్పొరేషను డైరెక్టరు ఎల్. మెహర్ ప్రసాద్, రజక కార్పొరేషను డైరెక్టరు జి.జనార్దన్,శెట్టిబలిజ కార్పొరేషను డైరెక్టరు ఎస్.తిరుపతి, కురకుల కార్పొరేషను డైరెక్టరు పి.తిరుపతిరావు, కె.రమణమ్మ, తెలుకల కార్పొరేషను డైరెక్టరు సిహెచ్. వెంకటరమణ,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమఅధికారి ఎస్. కృష్ణ, లబ్దిదారులు

# ఆరోగ్య సురక్ష ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోండి

### మున్సిపల్ చైర్ పర్సన్ ఈశ్వరమ్మ

సాలూరు,అక్టోబర్12(మేజర్న్యూస్)జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేదప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని సాలూరు మున్సిపల్ చైర్ పర్సన్ పి ఈశ్వరమ్మ అన్నారు గురువారం ఉదయం సాలూరు బాలికోన్నత పాఠశాల ఆవరణలో రామ కాలనీ ప్రజలకు వైద్య సేవలు అందించాలని శిబిరాన్ని చైర్పర్సన్ ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ కులాలు మతాలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు రోగులకు బిపి షుగర్ ఈసీజీ రక్త పూత పరీక్షలు కళ్ళు తనిఖీలు గర్భిణీలకు ఉచిత పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమములో సాలూరు సి హెచ్ సి ప్రభుత్వ వైద్యాధికారులు మరియు చిన్నపిల్లల వైద్య నిపుణులు చర్మ వ్యాధి నిపుణులు ఆర్తోపెడిక్ పోలియో కీళ్ల నొప్పులు వైద్యులు రోగులకు తనిఖీలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేశారు 60 ఏళ్ళు దాటిన వృద్ధులకు కళ్ళు తనిఖీ చేసి ఉచితముగా కళ్ళద్దాలు సరఫరా చేశారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైఫ్ చైర్ పర్సన్ వి అప్పలనాయుడు జరజాపు దీపిక వైస్ చైర్ పర్సన్ వైఎస్సార్ సాలూరు పట్టణ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్ జై రామ్ అన్ని శాఖలు అధికారులు మెడికల్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రక్తహీనతపై ప్రత్యేక దృష్టి

పార్వతీపురం, అక్టోబరు 19: రక్తహీనత, పోషకాహార లోపం నివారణకు, ప్రభుత్వ పథకాలు అమలుకు పార్వతీపురం మన్యం జిల్లాలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తీసుకుంటున్న చర్యలు, ప్రణాళిక అభినందనీయమని, మారుమూల గిరిజన ప్రాంతాలకు ఉపాధి హామీ పనులు ద్వారా మౌళిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, శిశుసంక్షేమ శాఖ మరియు ఇతర అభివృద్ధి పథకాలపై సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలను వివరిస్తూ రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, బాలికలు, బాలింతలు, శిశువులలో రక్తహీనత, పౌష్టికాహార లోపాలను అధిగమించుటకు వైద్యశాఖ, విద్యాశాఖ, మహిళా శిశుసంక్షేమశాఖల సమన్వయం పటిష్టపరుస్తున్నట్లు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. ప్రతి ఇంటినీ సర్వే చేసి రక్తహీనత, పోషకాహార లోపం ఉన్న వారిని గుర్తిస్తున్నారని, వారికి మందులు, పోషకాహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైరిస్కు గల గర్భిణుల కేసులను మెడికల్ అధికా



రులు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి అంగన్వాడి కార్యకర్త, సచివాలయ మహిళా పోలీసు, డిజిటల్ అసిస్టెంటు, మెడికల్ సిబ్బంది, ఉపాధ్యాయులను భాగస్వాములను చేసి వారికి కావలసిన మందులు, పోషకాహారం సక్రమంగా పంపిణీ జరిగేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. వైద్యాధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. నాడు-నేడు పనులు ద్వారా పాఠశాలలలో మంచినీరు, మరుగుదొడ్ల వసతి కల్పించడం జరిగిందని, పదవతరగతి ఫలితాలలో రాష్టంలోనే ఉత్తమ ఉత్తీర్ణతా శాతం సాధించినట్లు తెలిపారు. టీకా కార్యక్రమం, ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, జగనన్న సురక్ష శిబిరాలు వివరాలను ముందుగా ప్రజలకు తెలియపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఆర్. గోవిందరావు, జిల్లారెవిన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా వెద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాథ రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రేమ్

## వర్షా భావాన్ని తట్టుకునే చర్యలు చేపట్టాలి

### -ఏవో కొల్లి తిరుపతిరావు

పాచిపెంట, అక్టోబర్ 19, మేజర్ న్యూస్:గత 20 రోజులుగా వర్షాలు లేకపోవడం వలన మెట్టు పంటలు వర్షాభావ ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందని రైతులు తగు చర్యలు చేపట్టడం ద్వారా పంటలను రక్షించుకోవచ్చు అని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో పి కొనవలస రైతు భరోసా కేంద్రం పరిధిలోగల పంటలను గురువారం పరిశీలిస్తూ రైతులకు పలు సూచనలు జారీ చేశారు. వరి పంట: వర్షాభావానికి గురయ్యే పంటపై రెండు శాతం యూరియా ద్రావణాన్ని పిచికారి చేసుకోవడం ద్వారా పది రోజులపాటు పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. ఎండ వేడిమికి దోమపోటు మరియు పాము పొడ తెగులు ఉధృతి ఎక్కువగా ఉందని ఆర్ జి ఎల్ 2537 మరియు సాంబ మసూరి రకాలు వీటిని తట్టుకోలేవని, నివారణ చర్యలుగా ఇమెడా క్లోప్రేడ్ లేదా థయో మెధగ్జామ్ లేదా చెస్ లేదా అప్లాడ్ వంటి మందులలో ఒకదానిని సాఫ్ లేదా హెక్సా కొనజోల్ లేదా ప్రాఫీ కొనజోల్ మందులతో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. పత్తి పంట: వర్షాభావానికి గురయ్యే పత్తి పంటపై మల్టీకే ఐదు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని లేదా రెండు శాతం యూరియా ద్రావణాన్ని ఫిజికల్ చేసుకోవాలని సూచించారు. వర్షా భావానికి రసం పీల్చు పురుగులు ఉధృతి ఎక్కువ అయ్యే అవకాశం ఉందని వీటి నివారణకు ఎసిటమిప్రిడ్ లేదా తయో మెతాక్జోమ్ లలో ఒకదానిని 0.4 గ్రాములు ఒక లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ నాగమణి మరియు రైతులు పాల్గొన్నారు.



# రూ. 180 కోట్లతో విశాఖలో యూనిటీ మాల్ నిర్మాణం

### రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి



విశాఖపట్నం, అక్టోబర్ 19: సుమారు 180 కోట్ల రూపాయలతో విశాఖలోని రామానాయుడు స్టూడియో సమీపంలో ఐదు ఎకరాలలో కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యూనిటీమాల్ ని నిర్మించేందుకు రంగం సిద్ధం చేశామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. రాంనగర్ వివిఎమ్ఆర్డిఏ కాంప్లెక్స్ లో కొత్తగా ఏర్పాటు చేసిన ఆప్కో, లేపాక్షి షోరూమ్ ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిటీమాల్ నిర్మాణానికి కావలసిన భూసేకరణ పూర్తయిందని, ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా సిద్ధంగా ఉందని చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళ నైపుణ్యాలను ఈ యూనిటీ మాల్ లో ఏర్పాటు చేయనున్నామని, సరసమైన ధరలకు ప్రజలు వాటిని విక్రయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అదే విధంగా యూనిటీ మాల్కు సమీపంలోనే ఒక కన్వెన్షన్ సెంటర్ ను నిర్మించనున్నామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్స్ రూపొందించిన ఈ హైబ్రిడ్ మోడల్ లేపాక్షి, ఆప్కో షోరూమ్ 94వదని ఆయన చెప్పారు. ముఖ్యంగా చేనేత, హస్తకళల కార్మికులను ప్రోత్సహించేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి షో రూమ్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో సుమారు 1000 కోట్ల రూపాయల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని చెప్పారు. అలాగే రెండు లక్షల మంది చేతి వృత్తుల పని వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం విస్తృతమైన చర్యలు తీసుకుందని వివరించారు. ఉప్పాడ, మంగళగిరి, కాళహస్తి తదితర ప్రాంతాలకు చెందిన వస్త్రాల విక్రయానికి ప్రభుత్వం నిరంతరం చేయూతని అందిస్తోందని అలాగే ఏటికొప్పాక, కొండపల్లి, లేపాక్షి కళా వస్తువుల విక్రయానికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ ఈ షోరూంలో తొలి కొనుగోలు చేశారు.

# 74 వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన



గాజువాక, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 74 వ వార్డులోవిశేష స్పందన లభించింది. 74వ కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి ఆధ్వర్యంలో దయాల్ నగర్ 03, సిద్దేశ్వరం యుపిహెచ్సిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వార్డులో ఉన్న ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో మిల్లెట్స్ తో తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, జూన్ 6 ఏఎంహెచ్వో కిరణ్, ఆర్వో రామనారాయణ, జీవీఎంసీ డిఈ, మెడికల్ ఆఫీసర్, యూపీహెచ్సీ , జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు, లబ్ధిదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంగళపాలెం జగనన్న ఆరోగ్య సురక్ష లో 424 మందికి ఆరోగ్య తనిఖీలు



:కొత్తవలస పీహెచ్సి పరిధిలో మంగళపాలెం సచివాలయంలో జగనన్నఆరోగ్య సురక్ష ఉచిత మెగా వైద్యశిభిరం లో 424మందికి తనిఖీలు చేసినట్లు వైద్యాధికారి డా " , సీతల్ వర్మ, డా" సీతామహాలక్ష్మి తెలిపారు. సర్పంచ్ ఐతంశెట్టి దుర్గ, ఎంపీటీసీ ఐతం శెట్టి నాగమణి,వై సి పి నాయకులు, ఐతం శెట్టి అనిల్, ఐతం శెట్టి శ్రీను, ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు సెక్రటరీ ఉగ్గిన హైమావతి తెలిపారు. జగనన్న సురక్ష క్యాంపు కి ముఖ్య అతిధి గా శృంగవరపుకోట శాసన సభ్యులు కడుబండి శ్రీనివాసరావు హాజరయ్యారు.ఎమ్. ఎల్. ఏ. మాట్లాడుతూ గౌరవ ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్మోహనరెడ్డి విద్య, వైద్యానికి ప్రాముఖ్యత ఇచ్చారని, నిరుపేద ప్రజలు కి ఇంటి వద్దకే వైద్య పరీక్షలు, వైద్య సేవలు, మందులు, స్పెషలిస్ట్ డాక్టర్స్ సేవలు అందివ్వడం జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.నవరత్నాలు తో పాటు అభివృద్ధి, సంక్షేమం చేయడం ముఖ్య మంత్రికి రుణపడి ఉంటామని తెలిపారు.ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, జడ్పీటీసీ నెక్కల శ్రీదేవి,వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, ఎంపీడీఓ వై. పద్మజ,, మండల వై సి పి నాయకులు ,మాజీ ఎంపీపీ గోరపల్లి శివ, ,,డి. టీ. రమేష్ %వీ.జు ా%. బి.శ్రీనివాసరావు,,వైద్య శిభిరాలను అంగన్వాడీ ఫుడ్ స్టాల్స్, సందర్శించారు.డాక్టర్స్ తనిఖీ చేసే గది, ల్యాబ్ టెస్ట్, ఒపీ,, బీపీ, షుగర్, హెచ్. బి. టెస్ట్ చేసే గది, మందులు ఇచ్చు గది సందర్శించారు. జగనన్న సురక్ష మందులు బ్యాగ్స్ ఫోల్డర్స్, రోగులకు %మీూా% అందజేశారు .బీపీ, షుగర్, హెచ్. బి. డెంగీ, మలేరియా,టీబీ,యూరిన్ పరీక్షలు చేసి తనిఖీ చేసి ఉచితంగా మందులు అందజేసీ నట్లు తెలిపారు.అంగన్వాడీ ఫుడ్ స్టాల్ ని సందర్శించారు .జనరల్ ఓపీ -210 మందికి, గైనిక్ 72 మందికి, చిన్న పిల్లలు కి 65 మందికి 77 మందికి, కంటి తనిఖీలు తనిఖీ చేసినట్లు తెలిపారు. 4 గురుకి వై. ఎస్. ఆర్. కంటి వెలుగు కంటి అద్దాలు అందించారు.16 మందిని రిఫరల్ పంపినట్లు తెలిపారు. కంటి సమస్యలు 6 %జుచీ% 4,గైనిక్క -4,కార్డుయోటిక్ -1- మందిని రిఫరల్ చేసినట్లు తెలిపారు అంగన్వాడీ వర్కర్స్ ఫుడ్ స్టాల్ ఏర్పాట్లు చేసారు. గైనిక్ డాక్టర్ ఎన్. జ్యోత్స్న, జనరల్ సర్జన్స్ సాయి తేజా రెడ్డి, బి. శ్రీనివాస్,జనరల్ ఫిజిషియన్స్ , డా "బి. సింహాద్రి నాయుడు డా" సీతామహాలక్ష్మి " ,కంటి డాక్టర్ పి. రామలక్ష్మి, పీహెచ్ సి సిబ్బంది,రమణమ్మ. ప్రసాద్. సూరిదేముడు ,%మీూా% లు,ఏ. ఎన్. ఎమ్స్,ఆశ వర్కర్స్,సచివాలయ సిబ్బంది, గృహ సారదులు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

# జిల్లాలో 13259 మందికి రూ.13.259 కోట్లు జగనన్న చేదోడు



అనకాపల్లి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్: జిల్లాలో 13 వేల 259 మంది లబ్ధిదారులకు రూ 13 కోట్ల 25 లక్షల 90 వేలు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కుల వృత్తులు చేసుకునే రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్లకు జగనన్న చేదోడు పథకంలో చెక్కును అందజేశారు. అంతకుముందు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పాల్గొని చేదోడు పథకంలో రాష్ట్రంలోని లబ్ధిదారులకు రూ 10 వేల చొప్పున వరుసగా 4వ విడత ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని అందరూ వీక్షించారు. ఈ కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, జిల్లా జి ఎస్ డబ్ల్యు ఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి, బీసీ కార్పొరేషన్ ఎఇఓ వి.రమణమ్మ, ఏబీసీడబ్ల్యుఓ సురేషు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నా

# చెల్లూరు లో కరపత్రాలు పంపిణీ



విజయనగరం రూరల్ అక్టోబర్ 19 (మేజర్ న్యూస్) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం సాయంత్రం చెల్లూరు గ్రామంలో "బాబుతో నేను" కరపత్రాల పంపిణీ కార్యక్రమం రచ్చబండ విజయనగరం నియోజక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రసాదుల వరప్రసాదు, జొన్నవలస ఎంపీటీసీ రాజేష్ బాబు మండల పార్టీ అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గంటా పోలి నాయుడు తదితరులు పాల్గొన్నారు

# దుర్గాదేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం టౌన్ అక్టోబర్19(మేజర్ న్యూస్): మహాశక్తిస్వరూపిణైన దుర్గాదేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆకాంక్షించారు. గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు చండీ అవతారాన్ని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గా నవరాత్రి మండపాల వద్దకు ఆయన చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బొండాడ వీధిలోని కామాక్షమ్మకు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం కొత్త అగ్రహారం లో ఉన్న గణపతి కామేశ్వరి సహిత గాయత్రీ దేవి ఆలయంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామాక్షమ్మ ఆలయ చైర్మన్ అప్పర భక్తుల సోమరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బొండాడ వీధిలో వేంచేసిన కామాక్షి దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గురువారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిచ్చారన్నారు. తొమ్మిది రోజులు పాటు కుంకుమార్చనలు, అభిషేకాలు, నిత్య కైంకర్యాలు నిర్వహించి అమ్మవారిని కొలువు తీర్చుతున్నామన్నారు. నాలుగో డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ కామాక్షమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న నవరాత్రి మహోత్సవాలలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారని అన్నారు. వైసిపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు కేదారశెట్టి లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ కులాలకతీతంగా కామాక్షమ్మ వారి ఆలయానికి భక్తుల అధిక సంఖ్యలో రావడానికి అమ్మ యొక్క దివ్య లీలలే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం గౌరవ అధ్యక్షులు నాగమల్లి గణపతిరావు, కాకినాడ భూషణం, అలమండ పాపయ్య శాస్త్రి, వరాహాచారి తదితరులు పాల్గొన్నారు. కొత్తాగ్రహారం గాయత్రీ దేవి ఆలయంలో ఆలయ ప్రతినిధులు కొత్త నరసింహమూర్తి, పసుమర్తి గణేష్ మాట్లాడుతూ అత్యంత సాంప్రదాయ రీతిలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. తొమ్మిది రోజుల పాటు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంలో అమ్మవారు దర్శనమిస్తున్నారని అన్నారు.

# కొత్తూరులో 'పొద్దు పొడిచిన తూర్పు కాపు ఉద్యమం'

**-రిజర్వేషన్ల లో తూర్పు కాపులకు అన్యాయం జరుగుతోందన్న నినాదం**
**-తూర్పు కాపులను బిసి "ఏ"లో చేర్చాలని డిమాండ్**
**-కొత్తూరు నాలుగు రోడ్ల జంక్షన్ లో మానవహారం ఏర్పడి ఆందోళన**

కొత్తూరు,అక్టోబర్19(మేజర్ న్యూస్)ఉత్తరాంధ్ర జిల్లా ల్లో తూర్పు కాపులకు అన్యాయం జరుగు



తుందని ఆందోళన.రిజర్వేషన్లు అమలులో అన్యాయం జరుగు తుందని కొత్తూరులో నినదించిన తూర్పు కాపులు. కులాల పరంగా అనగారి పోతున్న తూర్పుకాపుల్ని బిసి "ఏ" చేర్చాలని గురువారం జిల్లాలో మొట్టమొదటి సారిగా కొత్తూరు మండలం నుండే తూర్పు కాపులు ఆందోళన బాట పట్టారు. అన్యాయానికి గురౌతున్న తమ కులానికి బిసి ఏ లోచేర్చాలని కోరుతూ మండల కేంద్రమైన కొత్తూరు నాలుగు రోడ్ల జంక్షన్ లో రాస్తా రోకో నిర్వంచి ఆందోళన చేపట్టారు. కొత్తూరు పుర వీధుల్లో ఆందోళన కారులు ఊరేగింపు నిర్వహించి భారీ ఎత్తు ణ నాలుగు రోడ్లు కూడలి కి చేరుకొని రాస్తా రోకో నిర్వహించారు. సుమారు గంటకాలం వాహనాలు ఎక్కడి కక్కడ నిలిచి పోవడంతో రాకపోకలకు తీవ్రఅంత రాయం ఏర్పడింది.ఈ సందర్భంగా ఆందోళన కారులు మాట్లాడుతూ ప్రధానంగా అనగారి పోతున్నతూర్పు కాపుల్ని బిసి"ఎ" లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఒక వేల కాపుల డిమాండ్ సాధ్యపడక పోతేబిసి డి లో జనాభా ప్రాతిపదికన ప్రత్యేక ప్రాధాన్యతకల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల బిసి డి లోకలసిన కులాలకు ఓ బి సి కల్పిస్తే కాపుల మనుగడ నిర్వీర్యమైపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తూర్పు కాపుల జీవితాలు పణంగా పెట్టి నిర్మాణం చేపట్టిన వంశధార ప్రాజక్ట్ వలన శ్రీకాకుళం జిల్లా సస్యశ్యామలం గా మారిందని, ఈ ప్రాజక్ట్ నిర్మాణంవలన జిల్లాలో అత్యధిక శాతం మంది కాపుల జీవితాలు నాశనమై పోయాయని, ఏ ప్రభుత్వం వచ్చినా తూర్పు కాపుల జీవితాలు మెరుగు పడలేదని ఆందోళన కారులు అన్నారు.రాజకీయపరంగా చూస్తే శ్రీకాకుళం జిల్లాలో తూర్పు కాపులకుతగిన ప్రాధాన్యత లేదని అన్నారు. తూర్పు కాపులనుబిసి 'ఏ' చేర్చాలన్న డిమాండే ప్రధానమని ఆందోళనకారులు నిన్నదిం చారు. రాజకీయాలకు



అతీతంగా వివిధ పార్టీల కు చెందిన మండల, నియోజకవర్గానికిచెందిన నాయకులు, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు , కార్యకర్తలు, కాపు కులస్తులు, పెద్ద సంఖ్య లో ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వయం ప్రత్యేకదృష్టి

**మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్**

పోలాకి (మేజర్న్యూస్): ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. గురువారం బొద్దాం గ్రామ పంచాయతీ సచివాలయం పరిధి ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలతో పాటు ఆరోగ్యపై ప్రత్యేక శ్రద్ధ చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వైద్య నిపుణులచే వైద్య పరీక్షలు మందులు పంపిణీ అన్నిచోట్ల జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు డాక్టర్స్ శ్రీనాథరావు రవికుమార్ మండల వైసీపీ పార్టీ నాయకులు కనితి కృష్ణారావు వైస్ ఎంపీపీ కె.తాతారావు స్థానిక సర్పంచ్ బెండి శ్రీనివాసరావు రెహమాన్ పురం సర్పంచ్ సనపల సోమేశ్వరరావు కనితి సత్తిబాబు చింతాడ వెంకట్రావు చింతాడ ఉమామహేశ్వరరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు కె లక్ష్మణరావు అంగన్వాడి కార్యకర్తలు సచివాలయం సిబ్బంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దసరా సందర్భంగా ప్రయాణికులకు ఏపీఎస్ఆర్టీసీ వారి శుభవార్త

శ్రీకాకుళం మేజర్ న్యూస్ అక్టోబర్ 19:దసరా సందర్భంగా ప్రయాణికులకు ఏపీఎస్ఆర్టీసీ వారి శుభవార్త..,,, దూర ప్రాంతాల నుంచి సొంత ఊర్లకి వచ్చి, వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థము ఏపీఎస్ఆర్టీసీ శ్రీకాకుళం జిల్లా వారు ప్రత్యేక బస్సులు ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా సాధారణ ఛార్జీలతో మాత్రమే నడుపుతున్నామని, ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని, ఆర్టీసీ ని ఆదరించాలని, శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీ ఏ. విజయకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసినారు. శ్రీకాకుళం జిల్లా నుండి హైదరాబాద్, విజయవాడ లాంటి దూరప్రాంతాలతో పాటు రాజమండ్రి, కాకినాడ, రావులపాలెం, అమలాపురం నకు కూడా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. రెండు వైపులా ఒకేసారి ముందస్తుగా రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు రానుపోను ప్రయాణపు



ఛార్జీ మొత్తం లో 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. వీ టి తో పా టు విశాఖపట్నం ద్వారకా బస్ స్టేషన్ నుంచి శ్రీకాకుళం మీదుగా ఇచ్చాపురం వరకు అన్ని ఊర్లకు ప్రతి 5 నిమిషములకు ఒక బస్సు సౌకర్యం కల దని అన్ని బస్సు స్టేషన్ల యందు ప్రయాణికుల రద్దీకి సరిపడే బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని, ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు తీసుకు న్నామని, అధికధరల ప్రైవేట్ బస్సులను, ఆశ్రయించాల్సిన అవసరం లేదని, ప్రజాదరణ పొందిన ఆర్టీసి, సౌకర్యవంతమైనప్రయాణం అందిస్తుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. భవానీ భక్తులు విజయవాడకి ప్రత్యేక బస్సులు కోరినచో వారికి బస్సులు ఏర్పాటు చేస్తామని, వివరముల కొరకు ఈ శ్రీకాకుళం1డిపో 995922 5608, శ్రీకాకుళం 2 డిపో 995922 5609,టెక్కలి డిపో 9959225611, పలాస డిపో 9959225610 నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరినారు.

# అర్హులైన వారికి ఇళ్లస్థలాలు

**ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు**

శ్రీకాకుళం, అక్టోబర్ 19:జర్నలిజాన్నే వృత్తిగా చేసుకొని, నిబద్ధతతో పని చేస్తున్న జర్నలిస్టులకు అన్ని విధాలా ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ పథకాలు అందించే దిశగా ప్రభుత్వం అడుగు వేస్తోందని ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం శ్రీకాకుళం ఆర్అండ్బీ అతిథి గహంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి శాసపు జోగినాయుడు ఆధ్వర్యంలో జర్నలిస్టుల బందం ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకొని దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కొమ్మినేని మాట్లాడుతూ పాత్రికేయ వత్తిలో చిత్తశుద్ధితో పని చేస్తున్న అనేక మంది పాత్రికేయులు కడు పేదరికాన్ని, దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, అటువంటి వారందరికీ సొంతింటి కల నేరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అర్హులై ఉండి, గతంలో ఎన్నడూ ఇంటి స్థలంగానీ, ఇళ్లగానీ పొందనటువంటి నిరుపేదలైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు సీఎం సిద్ధంగా ఉన్నారని వివరించారు. రాజకీయ



పార్టీలకు కొమ్ము కాసేలా వార్తలు రాయకుండా విలువలతో కూడిన జర్నలిజం చేస్తున్న వారికి ఎల్లప్పుడూ సమాజంలో సముచితమైన గుర్తింపు, గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. ప్రయివేటు పాఠశాలలో పాత్రికేయ కుటుంబ సభ్యులకు శతశాతం ఉచిత విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు కోరగా, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అగ్రతాంబూలం ఇస్తోందని, జర్నలిస్టుల పిల్లలకు కూడా ఉచిత విద్య అందించే అంశం పరిశీలనలో ఉందన్నారు.

## 21న జెడ్.పి.స్థాయి సంఘ సమావేశాలు

**జిల్లా పరిషత్ సి.ఈ.ఓ ఆర్.వెంకట రామన్**

శ్రీకాకుళం, అక్టోబర్ 19: జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు ఈ నెల 21న నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్.వెంకటరామన్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన జారీచేసారు.జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.00 గం.లకు స్థాయి సంఘాల సమావేశం ప్రారంభం అవుతాయన్నారు.ఉదయం 10.00 గం.లకు 6వ స్థాయి,11.00గం.లకు 3వ స్థాయి, మధ్యాహ్నం 12.00 గం.లకు5వ స్థాయి సంఘం సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మధ్యాహ్నం 2.00 గం.లకు 2వ స్థాయి, 3.00 గం. లకు 4వ స్థాయి,సాయంత్రం 4.00 గం.లకు 7వ స్థాయి , సాయంత్రం 5.00 గం.లకు 1వ స్థాయి సంఘ సమావేశాలు జరగనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి



కొత్తూరు అక్టోబర్19(మేజర్ న్యూస్)జగనన్న ఆరోగ్య సురక్ష అందిస్తున్న వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ జిల్లా కోశాధికారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు యల్ తులసి వరప్రసారావుఅన్నారు. మండలంలోని నివగాం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ప్రజల ఆరోగ్యం కోసం పలుపథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది,మాజీ సర్పంచ్ టంకాల రమణారావు,రిగేటి కన్నయ్య స్వామి,దాట్ల గణేష్, బూరాడ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసు చేదించిన పోలీసులు..

నరసన్నపేట,అక్టోబర్19(మేజర్న్యూస్):నరసన్నపేట మండలం ఉర్లాం పంచాయితీ కుమ్మరిపేట గ్రామంలో గొర్లె శ్రీదేవి (31) సోమవారం రాత్రి అనుమానాస్పదముగా మృతి చెందగా శ్రీదేవి తల్లి కోల.సరస్వతి మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరసన్నపేట పోలీసులు సి ఐ బి. ప్రసాదరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్సై వై. సింహాచలం దర్యాప్తు నిర్వహించారు. ఆధారాలు సేకరించి అదే గ్రామానికి చెందిన లబ్బ ఎర్రన్న (26)ను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు సి ఐ ప్రసాదరావు తెలియజేశారు. కేసు దర్యాప్తులో పోలీసులు సేకరించిన వివరాల మేరకు గొర్లె



శ్రీదేవి కి ఎర్రన్నకు సన్నిహిత సంబం ధం ఉందని, శ్రీదేవి వేరే వ్యక్తితో సన్నిహితంగా ఉందనే అనుమానంతో నిందితుడు ఎర్రన్న సోమవారం రాత్రి శ్రీదేవితో గొడవపడి కత్తితో మెడపై కోసి హత్య చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారించి గురువారం ఉదయం 10 గంటల సమయంలో అతని గృహము వద్ద అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. ప్రసాదరావు, ఎస్ ఐ వై. సింహాచలం తెలియజేశారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న దువ్వాడ

కోటబొమ్మాళి,అక్టోబర్ 19,మేజర్న్యూస్:కోటబొమ్మాళి లోని కొత్తమ్మతల్లిని రాష్ట్ర శాసన మండలి సభ్యులు దువ్వాడ. శ్రీనివాస్ దర్శించుకున్నారు. పాల్గొని ఈ కార్యక్రమంలో ఈవో వాకచర్ల రాధాకృష్ణ, ఆలయకమిటీ చైర్మన్ మాదవి కృష్ణారావు , కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ళ. సంజీవు రావు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా మహిళా పార్టీ అధ్యక్షులు చింతాడ. మంజు గణపతి ,మండల పార్టీ అధ్యక్షులు నూక. సత్తిరాజు పి ఏ సి ఎస్ అధ్యక్షులు బాడాన. మురళీ, వైస్ ఎంపీపీ సభ్యులు బోయిన. నాగేశ్వరరావు, దుక్క రామకృష్ణ రెడ్డి, సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యులు పాల.వసంత రెడ్డి,వైద్యనిపుణులు దానేటి. శ్రీధర్ కొత్తమ్మతల్లి ఉత్సవాలు పునస్కరించుకొని లక్ష రూపాయలు, ఏం ఎల్ సి దువ్వాడ శ్రీనివాస్ ద్వారా ఆలయ ఈఓకు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం లోని పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ హెూదాలలో, అధికారులు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న
# వైసీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్



**పాయకరావుపేట, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైసిపి అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్ పాల్గొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇంచార్జ్ చిక్కల రామారావు దగ్గరుండి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను పరిశీలించారు. సుమారు 600కు పైగా గ్రామస్తులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలతో పాటు వైద్యం చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొడ్డేటి ప్రసాద్ మాట్లాడుతూ పేదల కోసం ఆరోగ్య శ్రీ,108 ప్రవేశపెట్టిన ఘనత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. పేదల పక్షపాతి అయినా ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి మరో అడుగు ముందుకేసి ప్రతి పేదవాడికి ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించే విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మొట్టమొదట ఆరోగ్య శ్రీ పథకం మన రాష్ట్రంలోనే ప్రారంభమైందని తర్వాత మిగిలిన రాష్ట్రాలు ప్రారంభించాయని,అలాగే జగనన్న ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం కూడా మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా,జడ్పిటిసి లంక సూర్యనారాయణ,జగతా శ్రీను,ఇసరపు తాతారావు, దేవవరపు రాజేష్ కన్న, పన్నీరు పాపారావు, వంగలపూడి రామారావు, జొన్నకూటి సూరిబాబు, చిన్న అప్పల రాజు, ఎంపీటీసీలు,వైద్య సిబ్బంది,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హేండ్ బాల్ పోటీల్లో స్వర్ణ, కాంస్య పతకాలు సాధించిన కె.వి.1 విద్యార్థులు



**గోపాలపట్నం, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** న్యూఢిల్లీలో జరిగిన కే. వి. ఎస్. జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో నగరంలోని శ్రీవిజయనగర్, 104 ఏరియాలో గల కేంద్రీయ విద్యాలయ-1 విద్యార్థులు పాల్గొని స్వర్ణ, కాంస్య పతకాలు సాధించి విద్యాలయ కీర్తి పతాకాన్ని జాతీయ స్థాయిలో ఎగుర వేసారని ప్రిన్సిపాల్ గాదె కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎమ్. ఉదయభాను మూర్తిలు ఒక ప్రకటనలో తెలియజేసారు. విద్యాలయ ప్రతిష్ఠను, గౌరవాన్ని తమ విద్యార్థులు ద్విగుణీకృతం చేసారని వారు కొనియాడారు. దేశంలోని 18 కే.వి.ఎస్ ప్రాంతీయ విభాగాల నుండి అనేక మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో కే.వి.ఎస్ హైదరాబాదు రీజియన్ నుండి ప్రాతినిధ్యం వహించిన కే.వి. విద్యార్థులు అండర్-14 బాలురు విభాగంలో స్వర్ణ పతకం, ట్రోఫీని అండర్-14 బాలికల విభాగంలో కాంస్య పతకం, సాధించారని తెలిపారు. విజేతలను కేంద్రీయ విద్యాలయ సంగరన్ కమీషనర్ నిధిపాండే పతకాలు, ట్రోఫీలు, ప్రమాణ పత్రాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. యిందులో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన అండర్-14 బాలురు దేవరాజ్, లోచన్ మాణిక్య, రేవంత్, ఇనోష్ వీర్, స్వయమ్ కుమార్ సాహు, అండర్-14, బాలికల విభాగంలో కుమారి గీతిక, జాహ్నవిలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌ఆఫ్ ఇండియాకి ఎంపికైనట్లు తెలిపారు. అపూర్వమైన ఈ విజయం వెనుక ఉండి అహర్నిశలు శ్రమించి ఉత్తమ శిక్షణను అందించిన ఉపాధ్యాయులు ఉదయభాను మూర్తి, మధు సూదన్ రెడ్డి, సంజాకు వరిలను, శిక్షణకు సహకరించిన శ్రీ డి. వెంకటేష్, శివరామకృష్ణ, సతీష్, స్వరూప్ లను ప్రిన్సిపాల్ జె. కిషోర్ అభినందించారు.

## జగతా శ్రీనివాసును కలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**పాయకరావుపేట, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాసును మాడుగుల నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలదండలు, బొకేలు,శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జగతా శ్రీనివాసును కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాడుగుల నియోజకవర్గానికి చెందిన పడాల కొండలరావు, మైలపల్లి ఏసు, రాజు, ఎం.భాస్కర్ తదితరులు ఉన్నారు.

## పేద ప్రజల ముంగిటకే జగనన్న సురక్ష కార్యక్రమం ఎమ్మెల్యే కన్నబాబురాజు



**మునగపాక, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** పేద ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే కన్నబాబురాజు అన్నారు నాగులపల్లి సచివాలయ పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి వైద్య అందుతున్న తీరి గురించి అడిగి తెలుసుకున్నారు దీనికి ముందు రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్, బొడ్డేడ ప్రసాద్ ప్రజలందరికీ సక్రమంగా వైద్య ఆరోగ్య సేవలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు ఇస్తేర్ రాణి ప్రవల్లిక స్పెషలిస్ట్ డాక్టర్లు డాక్టర్ రాజ్ కుమార్ డాక్టర్ సుంకర ఇస్తేరు అప్త లిస్టు సంధ్య సిహెచ్‌ఓ దేవకాంత ఆరోగ్య పర్యవేక్షకులు విజయలక్ష్మి మహేష్, వైద్య సిబ్బందితో కలిసి వైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమార్ వర్మ ఎంపీపీ మళ్ల జయలక్ష్మి జెడ్పిటిసి పెంటకోట సోంబాబు వైసిపి మండల కన్వీనర్ ఆదారి గణపతి అచ్చియ్య నాయుడు వైస్ ఎంపీపీ చందాద దేవి ఎంపిటిసి మల్ల కాశి సురేష్ బొడ్డేడు బుజ్జి సర్పంచ్ జామి చిన్నమ్మలు సింగర్ రాజు ముచ్చికర్ల సత్యనారాయణ కాండ్రేగుల ప్రకాష్ ఎంపీడీవో మన్మధరావు ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్ర చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** కొత్తూరు మేజర్ పంచాయతీ పరిధిలోని ఎర్ర చెరువు అభివృద్ధి పనులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం పరిశీలించారు. చెరువును పూర్తిస్థాయిలో శుభ్రపరిచి, దాని చుట్టూ బండ్ ఏర్పాటు చేసే కార్యక్రమం శరవేగంగా జరుగుతోంది. అలాగే బండ్ వెంబడి మొక్కలు నాటే కార్యక్రమం కూడా చురుకుగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంత్రి అమర్నాథ్ చెరువు వద్దకు చేరుకొని అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు, నిర్వాహకులకు కొన్ని సూచనలు, సలహాలు కూడా ఇచ్చారు. పనులు వీలైనంత త్వరగా పూర్తి కావాలని మంత్రి అమర్నాథ్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉపాధ్యక్షురాలు బీశెట్టి సత్యవతి, ఎంపిపి గొర్లి సూరిబాబు, వైసీపీ మండల కార్యదర్శి బీశెట్టి జగన్, తహసీల్దార్ గంగాధర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ల గ్రామంలో శరన్నవరాత్రులు
# శ్రీ శ్రీ అనాధేశ్వర స్వామి ఆలయంలో



**చింతపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** చింతపల్లి మండల కేంద్రంలో అంతర్ల గ్రామం శివానంద మాతాజీ వినోద్ గార్ల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ లలితా దేవి అలంకరణ జరిగినది ఉదయం లలితా హోమం నవగ్రహాల మండపం మరియు అభిషేకాలు సాయంత్రం దుర్గాదేవి హోమం జరిగిందన్నారు. కార్యక్రమంలో భవానీలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ ప్రశంసలు అందుకున్న
# శెట్టిపాలెం విద్యార్థిని గీతిక



**మాకవరపాలెం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన కొంచా గీతికకి ప్రధానమంత్రి నరేంద్ర మో డీ నుంచి ప్రశంసలు లభించాయి. వేములపూడి జెడ్పీ బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గీతిక ఇటీవల ప్రధాని 9, 10వ తరగతి విద్యార్థులకు విద్యార్థుల ఆలోచనా, అభిప్రాయాలు తెలుసుకోవడానికి నిర్వహించిన ఇటీవల పరీక్ష పే చర్చ-2023 కార్యక్రమంలో గీతక పాల్గొని ఉత్తమ ఆలోచనా అభిప్రాయాన్ని తెలియచేయడంతో ప్రధాని అభినందిస్తూ తనకి ఉజ్వల భవిష్యత్తు దక్కాలంటూ ప్రశంసాపత్రాన్ని తపాలా శాఖ ద్వారా పంపించారు. ఉత్తమ ప్రశంసా పత్రాన్ని పొందిన గీతికని నూకరాజు మాస్టర్, సాయానికి పది రూపాయలు సేవా సంస్థ టీం, యువత, గ్రామ ప్రజలు అభినందించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష
# శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**మాకవరపాలెం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ కోరారు. గురువారం మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల వద్ద ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భారీగా హాజరైన రోగులకు స్థానిక వైద్యులతోపాటు ప్రత్యేక వైద్యులు వైద్య సేవలు అందించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, ఎంపిడిఒ అరుణశ్రీ, సర్పంచ్ ప్రసాద్,సచివాలయ,వైద్యులు పాల్గొన్నారు.

## గ్రామస్థుల చేతిలో హత్యమైన
# 12 అడుగుల కింగ్ కోబ్రా



**గొలుగొండ, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం గొలు గొండలో గ్రామస్థుల చేతిలో 12 అడుగుల కింగ్ కోబ్రా హతమైంది. గురు వారం ఉదయం గ్రామస్థుల 12 అడుగుల కింగ్ కోబ్రా గ్రామస్థుల కంట కనపడటంతో గ్రామస్థులు, యువకులు వెంటనే దాన్ని వెంబడించి కర్రలతో కొట్టి హత్యమార్చారు. ఈ 12 అడుగుల భారీ పామును చూసేందుకు గ్రామస్థులు ఎగబడ్డారు.

## జోగుంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం



**గొలుగొండ, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం జోగుంపేటలో గురువారం జగనన్న ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గజ్జలపు మణికుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అందరూ ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వైద్యులు గ్రామస్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైసిపి అధికార ప్రతినిధి జక్కు అప్పలస్వామినాయుడు, సర్పంచ్ జువ్వల లక్ష్మీ, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మంత్రిపాలెం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న సురేష్ రాజు

### తన వంతు సాయంగా 30వేలు అందజేత



**సబ్బవరం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 85 వ వార్డు మంత్రి పాలెం జె ఎన్ ఎం ఆర్ కాలనీ లో ప్రతిష్టించిన దుర్గా దేవి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వర్తిస్తున్నారు. స్థానిక ఉత్సవ కమిటీ పెద్దలు గురువారం ఉదయం అరిపాక వచ్చి సురేష్ రాజ్ ని అమ్మవారి సన్నిధి కి రావాలని కోరారు. వారి ఆహ్వానం మేరకు వైకాపా జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాలిశెట్టి సురేష్ రాజ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తన వంతు సాయం కింద ముప్పై వేల రూపాయల నగదును కమిటీ సభ్యులు కి అందజేశారు. కాగా ఉత్సవ కమిటీ సభ్యులు సురేష్ రాజ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం చంద్రబాబు

### జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్



**కొయ్యూరు, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అని జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని రావణాపల్లి పంచాయతీ గ్రామంలో ప్రసాద్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గొప్ప విజన్ గల నేత చంద్రబాబు అని కొనియాడారు. వైసిపి అరాచకాలకు విసుగెత్తిన ప్రజలు చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమని గ్రహించి చంద్రబాబుకు బ్రహ్మరథం పడుతుంటే చూసి ఓర్వలేక ఓటమి భయంతో ఆయనపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. వైసిపి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బాబు కోసం నేను సైతం, రచ్చబండ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి తెదేపా నేతలు చిరంజీవి చంద్రరావు కృష్ణంనాయుడు శివప్రసాద్ ప్రసాద్ వెంకటేశ్వర్లు రత్నం సోమరాజు రాజబాబు తదితరులతోపాటు అధిక సంఖ్యలో యువకులు మహిళలు తెదేపా జనసేన అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కృష్ణదేవిపేటలో ఒక్క రోజు నిరాహార దీక్ష



**గొలుగొండ, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయానికి స్వాతంత్ర్య సమరయోధులు గాం గంటం, మల్లు దొరల పేర్లు పెట్టాలని కోరుతూ జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలోని అల్లూరి స్మారక పార్కులో ఈ నెల 20న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఒక రోజు నిరాహార దీక్ష చేస్తున్నట్లు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పివి.సత్యనారాయణరావు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంఘ సభ్యులు, గిరిజనులు, రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## జీతాలు లేవు పండగ గడిచేదెలా బొత్స గారు

### - సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన



**రావికమతం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు కాళీ పాత్రలతో నిరసన తెలిపారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగికే పెంటయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష పేర్కొన్న జాబ్ చార్ట్ ప్రకారం తూచా తప్పకుండా విధులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతము ఇస్తున్న వేతనాలు అంతంత మాత్రమే అయినందున అర్ధకిలతో తమ కుటుంబ సభ్యులు కాలం వెలదీస్తున్నారన్నారని వాపోయారు ఈ కారణంగా తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులుకు ఇస్తున్నట్టుగా డిఏ, హెచ్ఆర్ఏ ఇవ్వాలని గత కొంతకాలంగా తమ సంఘ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వినతిపత్రం ఇస్తున్నామన్నారు అయినప్పటికీ ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం ఇస్తున్న వేతనమైన ప్రతినెల విధిగా ఇచ్చినట్లయితే కొంతవరకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండవన్నారు గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం తమకు వేతనాలు మంజూరులో తీవ్ర జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని తమ సంఘ సభ్యులు విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా జూలై నెలలకు సంబంధించి వేతనాలు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం విజయదశమి పండగ జరుపుకునేందుకు ఆగస్టు సెప్టెంబర్ వేతనాలు విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రామారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పర్యటన విజయవంతం చేయండి

### - సర్పంచ్ భవాని

**కొయ్యూరు, అక్టోబర్ 19, మేజర్ న్యూస్:** పంచాయతీలో నేటి డిప్యూటీ సీఎం రాజన్నదొర, వైసిపి ఉత్తరాంధ్ర పరిశీలకులు వైవి సుబ్బారెడ్డి ల పర్యటనను విజయవంతం చేయాలని డౌనూరు సర్పంచ్ పొట్టిక భవాని కోరారు. తమ పంచాయతీ డౌనూరులో నాలుగు కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిగ్ బజార్ కు డిప్యూటీ సీఎం రాజన్న దొర వైసిపి ఉత్తరాంధ్ర పరిశీలకులు వైవి సుబ్బారెడ్డిలు శంకుస్థాపన చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా అరకు ఎంపీ మాధవి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ పాడేరు సబ్ కలెక్టర్ తదితర పలువురు ప్రజా ప్రతినిధులు జిల్లా స్థాయి నేతలు హాజరుకానున్నారన్నారు. కావున మండలంలో గల వైసీపీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ నామినేటెడ్ పదవుల చైర్మన్లు డైరెక్టర్లు నేతలు సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## సంక్షేమంతో పాటు ఆరోగ్య భద్రత ప్రభుత్వ లక్ష్యం

### - ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



**రావికమతం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రతి ఒకరికి సంక్షేమతో పాటు ఆరోగ్య భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని చోడవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. మండలంలో మరుపాక గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒకరికి నవరత్నాల పథకంలో భాగంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. దీనితోపాటు ఆరోగ్య భద్రత కూడా ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం అమలు చేస్తున్న విషయం తెలిసిందే అన్నారు తాజాగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం లో భాగంగా ప్రతి ఇంటికి ఆరోగ్య సిబ్బంది వెళ్లి రోగులను గుర్తించి వారికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ శిబిరానికి తరలివచ్చిన సుమారు 400 మంది రోగులకు స్పెషలిస్ట్ వైద్యులు ఎస్ ప్రవీణ, దుర్గాప్రసాద్, ప్రియాంక, మోహిని సురేఖ విజయ రాజ్ కుమార్ లు వైద్యంఅందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేశ్వరరావు, ఎండిఓ వెంకన్న బాబు, పాల్గొన్నారు

## మూడు దశాబ్దాల సమస్యకు పరిష్కారం..

### ప్రజా ప్రతినిధులు కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు



**పెందుర్తి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్:** అది ముప్పై సంవత్సరం క్రితం సమస్య.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ దృష్టికి తీసుకురాగా ఆయన అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి తో సహకారంతో సమస్య పరిష్కారానికి కృషి చేశారు.దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం, చింతల అగ్రహారం గ్రామం లో 30 ఏళ్ల నుండి పరిష్కారం కానటువంటి రైల్వే ట్రాక్ ప్రక్కన డ్రైనేజీ నిర్మాణ సమస్యను పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ శ్రీమతి సత్యవత మ్మ దృష్టికి గతంలో గ్రామస్తులు తీసుకురావడం జరిగినది. ఎంపీ ఈ సమస్యపై వెనువెంటనే స్పందించి డ్రైనేజి నిర్మాణం అనుమతులు కొరకు రైల్వే అధికారుల నుండి అనుమతులు మంజూరు చేయించి ,అదేవిధంగా జీవీఎంసీ విశాఖపట్నం వారి నుండి డ్రైనేజీ నిర్మాణం కొరకు 26 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగినది. చింతల అగ్రహారం గ్రామస్తుల చిరకాల కొరకు ఈ డ్రైనేజీ నిర్మాణము పనులు ప్రారంభించడంతో గ్రామస్తులు అందరూ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి , ఎంపీ కి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

## ఈ నెల 22న మెగా రక్తదాన శిబిరాలు

**విజయనగరం టౌన్, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ఈనెల 22వ తేదీన నగరంలో ఉన్న అన్ని స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహకులతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అ ధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్ పేర్కొన్నారు ఈ మేరకు స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని అన్నారు. అందువల్ల స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పైడితలమ్మ జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛంద సంస్థలు,రక్తదాన శిబిరాల నిర్వహకులు ఆధ్వర్యంలో 22వ తేదీన స్థానిక చాసో స్మారక భవనంలో మెగా రక్త దాన శిబిరాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆరోజు ఉదయం వాక్ ఫర్ విజయనగరం పేరుతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని, రక్తాన్ని దానమిచ్చి ప్రాణదాతలుగా మారాలని కోరారు. ఈ సమావేశంలో కార్యక్రమ నిర్వహకులు పద్మనాభం,ప్రవీణ్ అంచాలయా, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# డీఆర్‌డీఏ పీడీకు షోకాజ్ నోటీస్

**- జీవనధార మందుల షాపులలో సుమారు కోటి రూపాయలు అక్రమాలు -ఎస్ఈఆర్‌పీ కార్యాలయం నుంచి అందిన నోటీస్**

నర్సీపట్నం, అక్టోబరు 19, మేజర్‌న్యూస్: ఉమ్మడి విశాఖ జిల్లాలో జీవనధార మందుల షాపుల్లో అక్రమాలకు పాల్పడిన ఉమ్మడి విశాఖ జిల్లా పీడీ ప్రస్తుతం అనకాపల్లి డీఆర్‌డీఏలో పనిచేస్తున్న సంజీవ్ బాబుకు ఎస్ఈఆర్‌పీ కార్యాలయం నుంచి షోకాజ్ నోటీస్ అందింది. ఈ మేరకు ఆర్ విజయవాడ నుంచి నెంబరు 146/హెచ్ఆర్/2022 తేదీ 13.10.2023 న కే.సంజయ్‌బాబుకు (ఎన్ఆర్‌పీ/04491), డీపీఎం ప్రస్తుత అనకాపల్లి జిల్లా డీఆర్‌డీఏ పేరున ఈ నోటీస్ అందజేశారు. జీవనధార మందుల షాపుల్లో కోట్ల రూపాయలలో అక్రమాలు చోటు చేసుకున్నాయని గతంలో ఎస్ఈఆర్‌పీ కార్యాలయానికి ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని పీడీని సీఈవో ఆదేశించారు. విచారణలో జీవనధార సొమ్ము పక్కదారి పట్టినట్టుగా నిర్ధారణ కావడంతో సీఈవో ఆదేశాల మేరకు విశాఖ పీడీ ప్రస్తుతం అనకాపల్లి జిల్లా డీఆర్‌డీఏ లో పని చేస్తున్న కె.సంజయ్‌బాబుకు షోకాజు నోటీసు జారీచేశారు. విచారణపై జీవనధార మందుల షాపులలో 85లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగినట్టు నిర్ధారణ అయినట్టు రుజువు కావడంతో ఈ నిధులకు సంబంధించి లెక్కల చెప్పాలని ఈ నిధులు ఎవరి ఖాతాల్లోకి వెళ్లాయో తెలియజేయాలని కోరుతూ షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఇదే కాకుండా గతంలో కూడా ఇతనిపై పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. అప్పట్లో కూడా ఇదేవిధంగా విచారణ రుజువు కావడంతో పలుమార్లు షోకాజ్ నోటీసులు అందుకున్నారు. కానీ ఇతనిలోఎటువంటి మార్పు కనిపించలేదని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. 2019–20లో రూ.66లక్షల 32వేల 865లు, 2020–21లో రూ.3లక్షల 36వేల 167లు, 2021–22లో రూ.12లక్షల 54వేల 161లు చొప్పున నిధులు దుర్వినియోగం జరిగినట్టు విచారణలో బయటపడింది. వైద్యశాఖలో స్టాఫ్‌నర్స్ నియామకాల్లో కూడా అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని గగ్గోలు పెడుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వుండగానే తాజాగా జీవనధార మందుల షాపుల్లో అక్రమాలు చోటు చేసుకోవడం నిధులు గోల్‌మాల్ జరగడం దానిపై పీడీకి నోటీసు రావడం జరిగింది. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు ఎందుకు ఇటువంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవడం లేదో మరి వారికే తెలియాలి. నర్సుల నియామకాల్లో పెద్దఎత్తున లక్షల్లో డబ్బు చేతులు మారినట్టు ఆరోపనలు వచ్చాయి. దీనిపై కూడా విజయవాడ కమిషన్‌కు ఫిర్యాదులు కూడా వెళ్లాయి. ప్రజారోగ్యాన్ని కాపాడవలసిన శాఖలో ఇంత భారీ ఎత్తున అవినీతి అనకొండలు వున్నారంటే ప్రతిఒక్కరు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంతవరకు రెవెన్యూ శాఖలోనే ఎక్కువగా అవినీతి అక్రమాలు జరిగేవని వినేవాళ్లము. ప్రస్తుతం ఉమ్మడి విశాఖ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖలో అవినీతి పెచ్చుమీరిపోయింది. ఈ శాఖపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించకపోతే నిజాయితీ అధికారుల పరువు కాస్త గంగలో కలిసిపోయినట్లేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## దుర్గమ్మకు భక్తిశ్రద్ధలతో
# సారే పసుపు కుంకుమ సమర్పణ



కొయ్యూరు, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను మండల వ్యాప్తంగా భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు. కొయ్యూరు కొండపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయ ధర్మకర్త, జీసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు భక్తులు గురువారం గ్రామం నుండి ఆలయం వరకు భారీ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సారే చీర పసుపు కుంకుమలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదవ రోజు అమ్మవారిని కొయ్యూరులో మహిషాసురమర్దినిగా అలంకరించి భక్తులు పూజలు నిర్వహించారు. కాకరపాడు రేవళ్లు మంప శరభన్నపాలెం ఎం మాకవరం చింతలపూడి పెదమాకవరం తదితర గ్రామాలలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా కనకదుర్గ మండపాల వద్ద భక్తులు విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారు మహాచండి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భవాని భక్తుల శరణు ఘోషతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## భక్తిశ్రద్ధలతో అరబుపాలెంలో
# దుర్గాదేవి తల్లి సారే ఊరేగింపు

మునగపాక, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్: మండలంలోని అరబుపాలెం గ్రామంలో దుర్గాదేవి అమ్మవారి సారి ఊరేగింపు కార్యక్రమం గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది గౌరీ యూత్ సిక్స్ బాయ్స్ ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులు గ్రామ పెద్దలు భవానీ భక్తులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు వందలాదిమంది భక్తులు తమ శక్తి మేరకు కానుకలను నైవేద్యాలను తీసుకువచ్చి సారే ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు పంచాయతీ భవనం వద్ద గౌరీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి, పీఠకం వద్ద నుండి ప్రారంభమైన ఈ ఊరేగింపు రామాలయం ఒంపోలుపేట ఏతపేట ఎంపీపీ స్కూలు నడివీధి మీదుగా గ్రామంలో ప్రదర్శనగా తిరిగి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో యువకులు కొయిలాడ చైతన్య కోయిలాడు గంగాధర్ ఆదారి మహేష్ ఆదారి యోగి ఆదారి రాము బొడ్డేడ ఆది కాంగ్రేగుల మధు పాల సంఘం అధ్యక్షుడు బొడ్డేడ లో గంగాధర్ ఆదారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## లా యూనివర్సిటీ నూతన విసిగా
# డి.సూర్య ప్రకాష్ రావు బాధ్యతలు స్వీకరణ



సబ్బవరం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్: దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ నూతన ఉపకులపతిగా ప్రో. డి. సూర్య ప్రకాష్ రావు నియమితులయ్యారు. విశ్వవిద్యాలయ కులపతి మరియు గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఉత్తర్వుల మేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ న్యాయ శాఖ జి ఓ జారీ చేసింది.. ప్రస్తుతం ప్రొ. డి. సూర్య ప్రకాష్ రావు ఆంధ్ర యూనివర్సిటీ లో గౌరవ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ప్రొ. డి. సూర్య ప్రకాష్ రావు కి విశ్వవిద్యాలయ అధ్యాపకులు అధ్యాపకేతరులు నూతన ఉపకులపతి ని కలిసి అభినందించారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి మన్మధ రావు, డాక్టర్ ఆచార్య శ్రీసుధ, ప్రజా పౌర సంబంధా వ్యవహారాల అధికారి ఆచార్య విశ్వచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ, జడ్పీవైస్ చైర్మన్‌లకు సన్మానం

**శాలువకప్పి సన్మానించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



గరుగుబిల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉద్దవోలు గ్రామంలో గురువారం మండల పరిషత్ అధ్యక్షులుఉరిటి. రామారావుతో పాటు ఉమ్మడి జిల్లాలజిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల. బాపూజీ నాయుడు లను గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగాఎంపీపీరామారావు,జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబాల సురేష్ తదితరులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీతలు రామారావు, బాపూజీనాయుడులు మాట్లాడుతూ గ్రామఅభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి తథ్యం

**జనసేన అరకు పాడేరు ఇన్చార్జ్ గంగులయ్య**



కొయ్యూరు, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని అరకు పాడేరు నియోజకవర్గాల జనసేన పార్టీ ఇన్చార్జ్ వంపూరు గంగులయ్య అన్నారు. గురువారం మండలంలో పర్యటించిన జనసేనాని గంగులయ్యకు వీర మహిళలు జనసేన నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడికి అక్కడ ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన హక్కులు చట్టాలను వైసీపీ ప్రభుత్వం కాలరాస్తోందని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను విస్మరించి వారి పదవులు అధికారాన్ని కాపాడుకునేందుకే వైసీపీ నేతలు ప్రాకులాడుతున్నారని విమర్శించారు. నవరత్నాల పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ వైసీపీ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటోందని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు దాటుతున్న నేటికీ రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా కానరాక పోవడం శోచనీయమన్నారు. నిరుపేదలకు లక్షలాది గృహాలు మంజూరు చేశామని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెదేపా జనసేన పొత్తుతో రానున్న ఎన్నికల్లో విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ సర్కార్ను ఇంటికి పంపించాలనే ధ్యేయంతోనే తెదేపా జనసేన నేతల సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గతంలో సభ్యత్వం తీసుకున్న జనసైనికుల క్రియాశీల సభ్యత్వం ఇన్సూరెన్స్ బాండ్లను ఆయా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు లక్ష్మణ్ బుజ్జిబాబు సుధీర్ బాబు నాగార్జున రమేష్ శ్రీనుబాబు సూర్యప్రకాష్ సిద్దు భీమన్న రాజబాబు తదితర పలువురు పాల్గొన్నారు.

## వై.యస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి
# పాలాభిషేకం చేసిన - కె.కె రాజు



అక్కయ్యపాలెం, అక్టోబర్ 2, మేజర్‌న్యూస్: నాయిబ్రాహ్మణులకు, రజకులకు, టైలర్లకు "జగనన్న చేదోడు" పథకం ద్వారా వరుసగా నాలుగోవ ఏడాది 10వేలు ఆర్థిక సహాయం చేసిన శుభ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కె.కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు అయిన మొదటి రోజు నుండి ఈ రోజు వరకు కూడా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనగారిన వర్గాల వారి అభ్యున్నతి కోసం పేద ప్రజల యొక్క జీవన ప్రమాణాలు మెరుగు పరచటం కోసం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు ఇన్ని మంచి పనులు చేస్తు శ్రీ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషిచేస్తుంటే చూసి ఓర్వలేక ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని చూసి తట్టుకోలేని పరిస్థితిలో టిడిపి నాయకులు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలి రవి, కె.పి రత్నాకర్, పేడాడ రమణి కుమారి, నూకరాజు, యన్.రవి కుమార్, కె.సుశీల, యం.లక్ష్మీ, కర్రి రామా రెడ్డి, హరిపట్నాయక్, బొడ్డేటి కిరణ్,గంగామహేష్,బోగవల్లి గోవింద్, కె.సత్యనారాయణ, నవాబ్, నేపాల్ శ్రీను, లింగేశ్వరరావు, శంకర్, సత్యనారాయణ రెడ్డి, రవి, సంతోష్, వెంకటేష్, అశోక్, శ్రావణ్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు కక్ష సాధింపు చర్య -బేబీనాయన

రామభద్రపురం,అక్టోబర్ 19(మేజర్‌న్యూస్):కక్ష సాధింపు చర్యగా వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిందని బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బేబీ నాయన అన్నారు.గురువారం స్థానిక మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం నకు సరైన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని,మళ్లీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అవుతారని ఆయన అన్నారు.కడిగిన మంచి ముత్యంలా చంద్రబాబు నాయుడు బయటికి వస్తారని,ఎటు వంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేయడం ప్రజలు గమనిస్తున్నారని,వైసీపీ పాలన రాక్షపాలనగా తయారు అయిందన్నారు.గతంలో తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాల వారికి న్యాయం చేసిందని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం సోమరితనం నేర్పించి డబ్బులు పంచిపెట్టడం,అభివృద్ధిని కుంటుపర్చాం న్నారు.స్థానిక శాషనసభ్యుడు గతంలో ఎటువంటి అభివృద్ధి లేదు,నేను వచ్చాకే అభివృద్ధి జరిగింది అనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని,గతంలో తెలుగుదేశం పార్టీలో ఆయన మూడు సార్లు శాషనసభ్యునిగా చేసారని మరి ఆయన అప్పుడు అభివృద్ధి చేయలేదా అని ప్రశ్నించారు.తమ తాబేదార్లతో మరలా బిసి నినాదం సమావేశాల్లో తెస్తున్నారని,మరి మేము ఒక విద్యావంతుడిని,బిసి నాయకుడిని జడ్పీటిసిగా



నిలబెడితే ఆయన చేతుల్లో ఈయన ఓడిపోలేదా అని ఎద్దేవా చేశారు.నియోజకవర్గంలో ఎంతో మంది యస్సీ, యస్టీ,బీసీ నాయకులకు గౌరవ మిస్తూ,పేదలకు సహాయం చేస్తూ రాజకీయంగా అందరి అండదండలతో నడుస్తున్నామని ఖచ్చితంగా బొబ్బిలి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమన్నారు.రాజమండ్రిలో భువనేశ్వరి, బాలక్రిష్ణలను కలిసామని వారు చాలా ధైర్యంగా ఉండడంతో పాటు ఖచ్చితంగా ఈ సైకో పాలన పోయి మరలా పేద ప్రజల పాలన వస్తుందని ధైర్యం చెప్పారని తెలిపారు.వారిని స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలందరూ కష్టపడి పని చేసి మన ప్రభుత్వాన్ని మరలా అధికారంలోకి తీసుకొని వద్దామని అన్నారు.ఈసమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యకనిర్వహక కార్యదర్శి చింతల రామకృష్ణ మాట్లాడుతూ బేబీ నాయన నాయకత్వంలో అందరము కలిసి కష్టపడి పని చేసి మరలా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేస్తామని అన్నారు.యువగళం కార్యక్రమం తర్వాత ప్రజల్లో వస్తున్న స్పందన చూసి వైకాపా నాయకుల్లో కలవరం మొదలైందని,దానితో చంద్రబాబును అరెస్ట్ చేయడం,లోకేష్ ను విచారణల పేరిట ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదని అన్నారు.ఇక మరలా కొందరు నాయకులు ఎన్నికల ముందు బిసిల ఐక్యత అంటున్నారని, వీరికి తెంటు లక్ష్మునాయుడు పోటీ చేసినప్పుడు కనపడలేదా అని ప్రశ్నించారు.బొబ్బిలి రాజులను ఎప్పుడూ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆదరిస్తునే ఉన్నారని,బేబీ నాయన అందరి మనిషి అని,ప్రజల సేవకుడని ఆయన విజయాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు,దేశం పార్టీ నాయకులు పూడి రామినాయుడు,కనిమేరక వెంకటి,కనిమేరక నాగేశ్వరరావు,పలు గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం అందజేసిన బేబీ నాయన

తెర్లాం అక్టోబర్19(మేజర్‌న్యూస్) మండల పరిధిలోగల నందిగామ గ్రామానికి చెందిన పప్పల చిన్ననాయుడు రెండు ఎద్దులు మృతి కారణంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్ వి ఎస్ రంగారావు (బేబీ నాయన )గురువారం అతను కుటుంబాన్ని పరామర్శించే ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం పప్పల చిన్ననాయుడు నాటు బండి తోలుతుండగా ప్రమాదవ శాస్తూ బండి చక్రం గొంతులో పడి రెండు ఎద్దులు నీటిలో మునిగిపోయి



చనిపోయిన కారణంగా బాధితున్ని బేబీ నాయనా మాజీ ఎమ్మెల్యే తె %శీ% టు లక్ష్యం నాయుడులు సంయుక్తంగా బాధిత కుటుంబ యజమాని ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. జరిగిన సంఘటనపై బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ బేబీనాయన బాధితులకు ధైర్యాన్నిస్తూ 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు .ఈ సందర్భంగా వారితో పాటు తెర్లా మండల టిడిపి అధ్యక్షులు నర్సుపల్లి వెంకట నాయుడు నర్సుపల్లి వెంకటేశ్వరరావు విశ్రాంత ఉపాధ్యాయులు గండి అప్పలనాయుడు మాస్టారు టిడిపి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు వారి వెంట ఉన్నారు.

## మహిళా సంఘాల సభ్యులతో సమావేశం



వంగర అక్టోబర్ 19(మేజర్‌న్యూస్)స్థానిక ఐకెపి కార్యాలయం లో మండల మహిళా సమాఖ్య సభ్యులతో ఏరియా కోఆర్డినేటర్ చిరంజీవి, ఏపిఎం చక్రపాణి లు వి పి ఆర్ పి సర్వే పట్ల సమీక్ష సమావేశం నిర్వహించి సంఘ సభ్యులకు ట్రైనింగ్ ఇచ్చారు.. గ్రామాల్లో గ్రామైక్య సంఘాలు చేపట్టాల్సిన అంశాల పట్ల వివరించారు. మహిళా సంఘాల సభ్యులు గ్రామాల్లో తీసుకోవాల్సిన అంశాలపై పలు సూచనలు సలహాలు అందించారు. ప్రతి ఒక్క సభ్యురాలు కష్టపడి పనిచేయాలని ఆ దిశగా పనిచేస్తే తప్ప అభివృద్ధి బాటలో నడవలేవని అలా పనిచేయాలని వారు ఆదేశించారు. పై అంశాలు ను ప్రతి ఒక్కరూ చేపట్టాలని లేదంటే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎఫ్ పి ఓ గోవిందరావు, సి ఎఫ్ లు, సీసీలు శ్రీనివాస రావు, సంఘ సభ్యులు, మండల మహిళా సమాఖ్య ఉపాధ్యక్షులు గంట సుమతి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు నివారిద్దాం...బాలికలను చదివిద్దాం...

### రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు

బొబ్బిలి: అక్టోబర్ 19(మేజర్ న్యూస్):బాల్య వివాహాలు నివారించి బాలికలను విద్యావంతులుగా ఎదిగేందుకు సమాజంలో ప్రతివారు చేయూత నందించాలని బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ కాలేజీలో రోటరీ క్లబ్ కార్యదర్శి శ్రీ హరి




ఆధ్వర్యంలో బాలికలు- బాల్యవివాహాలు-నష్టాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా బ్యానర్ ప్రదర్శన చేశారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరమని బాల్యవివాహాలుచేసిన ప్రోత్సహించిన అది నేరమని అందుకు శిక్షార్హులు అవుతారని అన్నారు.బాలికలకు18 సంవత్సరాలు దాటినా తరు వాతే వివాహాలు చేయాలని సూచించారు. తల్లితండ్రులు బాల్య వివాహాలు వల్ల జరిగే అనర్థాలపైఅవగాహన కలిగి బాలికలను చదివించాలని వారికి వివాహ వయసు వచ్చేవరకు వివాహాలు చేయకూడదన్నారు బాల్యవివాహాలు సామాజిక నేరమని ,అవి బాలికల ఎదుగుదలకు ,అభివృద్ధికి అవరోదాలని సమాజం గుర్తించాలని అన్నారు హాజరైన బాలికలచే బాల్య వివాహాలు నిరోధానికి కృషి చేస్తామని ప్రతిన చేశారు. బాల్య వివాహాలు వల్ల సంభవించే అనర్థాలను హాజరైన బాలికలు మాట్లాడారు వారికి బహుమతులను అందించారు.కార్యక్రమంలో త్రిబుల్ ఎస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మోహన్ రావు సిబ్బంది భాస్కర రావు లు పాల్గొన్నారు.

# చండీ దేవి రూపంలో అమ్మవారి దర్శనం

**-పేరాపురం భవానీ పీఠంలో అమ్మవారి కి మహా చండీయాగం**

**-ఉదయం నుంచి రాత్రి వరకు నిర్గురామంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**-కార్యక్రమాలకు కిక్కిరిసిన భర్త జన సందోహం**

పూసపాటిరేగ: మండలంలోని పేరాపురం భవాని పీఠం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు అయిన గురువారం దుర్గాదేవి అమ్మవారు చండీ దేవి రూపంలో దర్శనం ఇవ్వడంతో ఉదయం 6 నుంచి రాత్రి వరకు నిర్విరామంగా అమ్మవారికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. అమలాపురం కు చెందిన వేద పండితులు సత్యానంద శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజతో ప్రారంభమైన కార్యక్రమం భవాని



భక్తులచే పుణ్యాహవాచనం,కలశ పూజలను నిర్వహిం చారు, పంచామృతాలతో కూడిన అష్టలక్ష్మి పూజలను కూడా భవాని భక్తులచే శాస్త్రోత్తంగా నిర్వహించారు. అనంతరం లోక కళ్యాణార్థం నిర్విరామంగా 3 గంటలపాటు చండీ హెూమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమంలో భవాని భక్తులతో పాటు భక్త జన సందోహంతో కిక్కిరిసిపోయింది. అమ్మవారికి ముత్తయిదువులతో అష్టోత్తర శతనామావళి పూజలను నిర్వహించారు. అంతకుముందు అమ్మవారికి నిమ్మకాయలతో కూడిన దండలతో పాటు, వివిధ రకాల పూల గజదండలతో అమ్మవారిని అలంకరించారు. అమ్మవారి సన్నిధిలో రాత్రి పొల ఆధ్యాత్మిక భజన కార్యక్రమాలను నిర్వహించారు.

# కలకత్తా దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో శంబంగి కుటుంబ సభ్యులు

బొబ్బిలి: అక్టోబర్ 19(మేజర్ న్యూస్):కలకత్తా లో జరుగుతున్న నవరాత్రి



శరన్నవరాత్రి ఉత్సవాల్లో గురువారం ఎమ్మెల్యే శంబంగి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ ఇండస్ట్రియాలిస్ట్,ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షులు విక్రాంత్ బాబు ఆహ్వానం మేరకు కలకత్తాలో జరుగుతున్న శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సోదరుడు శంబంగి వేణుగోపాల్ నాయుడు,ఎంపిపి శంబంగి లక్ష్మి, పాల్గొన్నారు.వారితో పాటు కలిసి విజయనగరం జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు బొత్స కాశినాయుడు,నిరంజన్ తదితరులు హాజరయ్యారు.

### జిల్లా విద్యుత్ బొబ్బిలి డివిజన్
## నూతన బ్రాంచ్ సెక్రటరీగా శంకరరావు

బొబ్బిలి: అక్టోబర్ 19(మేజర్ న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ 327 ఎన్నికలలో రాష్ట్ర సెక్రెటరీ సాయి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికలు నిర్వ హించారు.ఈ ఎన్నికలు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో బొబ్బిలి ఎన్జీవో హెూమ్‌లో జరిగిన సమావేశం లో బొబ్బిలి డివిజన్ బ్రాంచ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా అల్లు శంకరరావు బ్రాంచ్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది.అలాగే



బ్రాంచ్ ప్రెసిడెంట్ బి. రామ నాయుడు ని ఎన్నుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు త్వరగా పూర్తి చేయాలి

రేగిడి మేజర్ న్యూస్, మనబడి నాడు నేడు ఫేజ్ 2 పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపిడిఓ శ్యామల కుమారి సూచించారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంఇఓ లు ఎంవి ప్రసాదరావు, బొత్స ఎరకయ్య లు అధ్యక్ష తన ఎంపిడిఓ ఆధ్వర్యంలో ప్రధానో పాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహిం చారు.ఈ సంద ర్భంగా ఎంపిడిఓ మాట్లా డుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో నాడు నేడు పనులు నత్తనడకన సాగుతు న్నాయని ప్రధానోపాధ్యాయులు, ఇంజనీ రింగ్ అసిస్టెంట్ లు సహకరించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచిం చారు.ఎంఇఒ ప్రసాదరావు మాట్లాడుతూ దసరా సెలవుల్లో కూడా



ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు హాజరై పనులు వేగంగా జరిగేటట్లు చూడాలని దీనికి ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు సహకరించాలని అన్నారు. అనంతరం సమగ్ర శిక్ష డిఇ కిషోర్ కుమార్ మాట్లాడుతూ పనులు వేగవంతం చేయడంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్ద ని, ఎటువంటి అవసరం ఉన్నా తనకు ఫోన్ చేస్తే అందుబాటులో ఉంటానని తెలియజేశారు.ఈసమావేశంలో ప్రధానోపాధ్యాయులు, ఎఇ రవికుమార్,సిఆర్ఎంటిలు,ఎంఆర్సి సిబ్బంది,ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## దసరా సెలవులు సందర్భముగా పలు కార్యక్రమాలు

### గ్రంధాలయ నిర్వాహకులు మధుసూదన రావు వెల్లడి



**గరుగుబిల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** రాష్ట్రపౌరగ్రంథాలయ సంస్థ సంచాలకులు ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థులకు దసరా సెలవులు సందర్భముగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. ఈ మేరకు గురు వారంపలు కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అదే విధంగా ఈ నెల 24వ తేదీ వరకు విద్యార్థులకు పుస్తక పఠనం, స్టోరీటెల్లింగ్, తో పాటు ఆటలపోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ఉపయోగపడేపలు రకాలపుస్తకాలను సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న పలుకార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మధుసూదనరావు కోరారు.

## శ్రీ కన్యాక పరమేశ్వరి ఆలయంలో రాజరాజేశ్వరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**అనకాపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘంలో శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి శరన్నవరాత్రుల మహోత్సవాలు భాగంగా గురువారం అమ్మవారికి శ్రీ చక్ర అభిషేకాలు, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీ అమ్మవారి మంగళ వాయిద్యాలతో ఆలయ బేడ మండపంలో బేడ సేవా కార్యక్రమాలు జరిగాయి, శ్రీ వాసవి మాత భక్తులకు శ్రీ రాజరాజేశ్వరి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ బేడ మండపంలో సామూహిక కన్యకల పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి. కొరుపోలు జగదీశ్వరరావు. కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతీన దేవాలయంలో శరన్నవరాత్రుల మహోత్సవాలు



**అనకాపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం పొందూరు గౌరీ ప్రశాంత్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు అంపోలు గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు కనకదుర్గ దేవిగా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ మండపంలో మహిళలు చే సామూహిక సహస్త్ర పసుపు కొమ్ముల పూజ నిర్వహించారు. ప్రదక్షిణ పూర్వక రథోత్సవం ఆలయ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ,కోశాధికారి కర్రి శివ సూరి నారాయణ,ఏ.ఎన్.ఆర్. నర్సింగరావు, పెంటకోట బాలకృష్ణ, పెంటకోట ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెలవు దినములలో నిర్వహిస్తొన్న

## ప్రైవేటు కాలేజీలు చర్యలు తీసుకోవాలి




**అచ్చుతాపురం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాల నిర్వహిస్తున్న ప్రైవేటు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేయడం జరిగింది ధర్నా కార్యక్రమం లో అనకాపల్లి సాయి కుల్వంత్ కాలేజ్ యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పనిష్మెంట్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పబ్లిక్ హాలిడేస్ రోజున కూడా సెలవు ప్రకటించకుండా నిర్వహిస్తున్నారని, కాల పరిమిత మించి కళాశాల నిర్వహిస్తున్నారని విద్యార్థులు ఎఓ శ్రీనివాస రావు కి తెలియజేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ ధర్మశ్రీ గారు నీ కలవడం జరిగింది. వారికి కూడా వినతిపత్రం అందజేసి ప్రైవేట్ కళాశాల యాజమాన్యాల ధోరణి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ ఎస్ .నాగ రమణ మాట్లాడుతు సాయి కుల్వంత్ యాజమాన్యంపై పలుమార్లు పై సమస్యలు తెలియజేసిన ఆర్ ఐ ఓ గారు కానీ, స్థానిక డి వి ఇ ఓ తీసుకోకుండా వ్యవహరిస్తున్నారని వారిపై కూడా ఎంక్వైరీ వేసి చర్యలు తీసుకోవాలని అన్నారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ ఎం రమణ, జిల్లా ట్రెజరర్ గౌర్లి తరుణ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శివాజీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతిక సహాయంతో భూగర్భజల నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** గూగుల్ ఆధునిక సాంకేతిక సహాయంతో భూగర్భ జలాలను పసిగట్టి వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఇండో జర్మన్ ద్వైపాక్షిక ప్రాజెక్ట్ లో భాగంగా నిర్వహించిన వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో వాతావరణ మార్పులు, వర్షాభావం కారణంగా ప్రకృతి సిద్ధమైన జలాలు తగ్గిపోతున్నాయన్నారు. అంతేకాకుండా భూగర్భ జలాల ఎక్కువగా ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఇటువంటి పరిస్థితులలో తాగు నీరు, సాగు నీరు అందరికీ అందుబాటులో ఉండాలంటే జల వనరుల అన్వేషణ, జలాశయాల నిర్వహణ ఎంతో ఆవశ్యకమన్నారు. కాబట్టి అందుబాటులో ఉన్న జలాలను పొదుపుగా వాడటం, జలరాసులను కనుగొని తగిన విధంగా వినియోగించడం ఎంతో అవసరమన్నారు. దీనికి ఆధునిక సాంకేతిక విజ్ఞానం పట్ల అవగాహన ముఖ్యమని చెప్పారు. ఈ వర్క్ షాప్ లో జల నిర్వహణ – జలాల లభ్యతపై తెలియజేసే విషయాలను అవగతం చేసుకొని డ్వామా, ఇంజనీరింగ్ శాఖలవారు ప్రజలకు ముఖ్యంగా రైతులకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. అనకాపల్లి జిల్లాలో నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితిని, వాటిని ఏ విధంగా ఉపయోగించుకుంటే బాగుంటుందో అనే విషయంపై పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ డాక్టర్ ఎం. అశోక్ కుమార్, భూగర్భజల టెక్నాలజీ డైరెక్టర్, డాక్టర్ ఆర్ ఆర్ లక్ష్మి, టెక్నికల్ అడ్వైజర్ అమర్ సక్సేనా, సిపిఓ జి.రామారావు, వాటర్ రిసోర్సెస్ డిఈఈ రాజేంద్ర కుమార్, గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు, డ్వామా పిడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అండర్- 16 బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు



**అచ్చుతాపురం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు చత్తీస్ గడ్ రాష్ట్రం బిలాయి లో జరిగిన 42వ జాతీయస్థాయి సబ్ జూనియర్ అండర్– 16 బాలబాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఆంధ్ర రాష్ట్రం తరఫున పాల్గొన్న బాలుర జట్టు ఫైనల్స్ లో కర్ణాటక జుట్టుపై విజయం సాధించి ప్రథమ స్థానం సాధించగా బాలికల విభాగంలో ఫైనల్స్ లో తమిళనాడు తో తలపడి ద్వితీయ స్థానం సాధించడం జరిగినది. ఈ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి ఆంధ్ర రాష్ట్రానికి మెడల్స్ సాధించిన క్రీడాకారులను రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు వై. విజయ శంకర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రావు , విశాఖ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొంప నరసింహనాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపూడి శంకర్రావు, శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ చైర్మన్ ఆర్. వి. వి. నగేష్ విజయం సాధించిన ఆంధ్ర క్రీడాకారులను, కోచ్ మేనేజర్లను అభినందించడం జరిగినది.

## గవరపాలెం పార్క్ సెంటర్‌లో దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు

### ముఖ్య అతిథిగా హాజరై ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి ప్రత్యేక పూజలు



**అనకాపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** అనకాపల్లి గవరపాలెం పార్క్ సెంటర్ లోని శివశక్తి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అమ్మవారి దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం ముఖ్య అతిథిగా హాజరై అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి సత్యవతి ప్రత్యేక పూజలు జరిపారు. అంతకుముందు ఎంపీ డాక్టర్ సత్యవతి ని ఉత్సవ కమిటీ సభ్యులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో సాదరంగా ఆహ్వానం పలికి వారి చే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. అనంతరం ఎంపీ డాక్టర్ సత్యవతి చేతులు మీదుగా ముత్తయిదువు లకు వాయినాలు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పీల్లా రామచంద్రరావు (రాముడు), ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కాండ్రేగుల అప్పలనాయుడు, వాయినాల దాత ద్వారపూడి మురళి , రాఘవ, పోలమరశెట్టి సన్యాసినాయుడు, వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డులో వ్యాన్ బోల్తా



**అరకులోయ, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** అరకులోయ ఘాట్ రోడ్డులో కూరగాయల వ్యాన్ ప్రమాదవశాత్తు గురువారం బోల్తా పడింది. అనకాపల్లి నుంచి అరకులోయ మీదుగా అంతర్రాష్ట్రం ఒడిశాకు చెందిన జైపూర్ కు వెళ్తున్న కాయగూరల వ్యాన్ అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. గాలికొండకు సమీపంలోని మలుపు రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి వ్యాన్ బోల్తాపడింది. దీంతో వ్యాన్ లో ఉన్న కూరగాయలు రోడ్డు ఇరువైపులా చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ఘటనలో వ్యాన్ డ్రైవర్ తో పాటు అతడి సహాయకుడు సురక్షితంగా బయటపడ్డారు. మలుపు రోడ్డు లో వ్యాన్ బోల్తా పడడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. రోడ్డుపై పడ్డ కాయగూరలను మరొక చోట పోగు చేయడం, బోల్తా పడిన వ్యాన్ ను పక్కకు తొలగించడంతో యధావిధిగా వాహనాల రాకపోకలు కొనసాగాయి.

# చీమాలపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**- ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలనేే సి ఎం జగన్ ధ్యేయం**

**- యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు**



**అచ్యుతాపురం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం చీమాలపల్లి సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమనీ శాసనసభ్యులు యు.వి రమణ మూర్తి రాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) ప్రారంభించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం మరియు మందులు అందించడంతో పాటు రోగులకు సలహాలు సూచనలు ఇస్తారు కావున ప్రజలు అందరూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ బాలాజీ,డాక్టర్ లు డాక్టర్ విజయ్ ఎమ్ ఓ సి హెచ్ సి యలమంచిలి, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ రజిని,డాక్టర్ కళ్యాణి వి ఎమ్ ఓ పి హెచ్ సి హరిపాలెం, డాక్టర్ సుచరిత , డాక్టర్ సునీల్ జనరల్,మండల ప్రజా ప్రతినిధిలు మండల ఎమ్ పి పి కోన సంధ్యా బుజ్జి, జెడ్ పి టి సి లు , నర్మల కుమార్, దేశంశెట్టి శంకర్రావు, సియ్యాద్రి బైరాగి నాయుడు,పి ఎ సి ఎస్ శెట్టి నాగేశ్వరరావు, సర్పంచ్, సియ్యాద్రి బుజ్జి, నగిరెడ్డి నాగేశ్వరరావు,అధికారులు ఎమ్ ఆర్ ఓ శ్రీనువాసరావు, ఎమ్ పి డి ఓ విజయలక్ష్మి,ఎ.ఓ కృష్ణ,జోగారావు తాతబాబు, మజ్జ రమణ,,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చీడిక గ్రామం వద్ద హత్య!

**దోసలపాడు అగ్రహారంకు చెందిన వ్యక్తిగా గుర్తింపు**

**నక్కపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలం దోసలపాడు అగ్రహారం గ్రామానికి చెందిన కొల్లి సూరిబాబు (49) అనే వ్యక్తి గురువారం హత్యకు గురయ్యాడు. ఈయన గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ గ్రామానికి ఆనుకుని వున్న చీడిక గిరిజన గ్రామం కొండలకు వెళ్లే ప్రాంతంలో సూరిబాబు మృతదేహాన్ని స్థానికులు కనుగొన్నారు. విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో సీఐ అప్పన్న, ఎస్ఐ శిరీష సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సూరిబాబు తలపై గాయాలు వుండడంతో హత్యకు గురైనట్టుగా పోలీసులు భావిస్తున్నారు. క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరిస్తున్నారు.ఈ సంఘటన చీడిక, దోసలపాడు అగ్రహారం గ్రామాల్లో సంచలనం కలిగించింది. అన్ని కోణాల నుంచి దర్యాప్తు చేస్తున్నామని సీఐ అప్పన్న, ఎస్ఐ శిరీష చెప్పారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు సముద్రంలో టిడిపి నాయకులు నిరసన

**అచ్యుతాపురం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబు తో నేను కార్యక్రమంలో భాగంగా సముద్రంలో బోట్లపై సీనియర్ నాయకులు మేరుగు బాపు నాయుడు అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్దా నాగ జగదీశ్వర్ రావు, ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు రాజన్న రమేష్ కుమార్ ధూళి రంగనాయకులు అశ్వాపురం మండల అధ్యక్షులు జనపరెడ్డి నరసింగరావు హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతి రావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, తెలుగుదేశం పార్టీ నాయకులపై అనేక అక్రమ కేసులు పెడుతున్నారని ఈ చర్యలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు మరియు లోకేష్ కు ప్రజల్లో వస్తున్న మద్దతు చూసి ఈ ప్రభుత్వం వార్వలేక జైల్లో పెట్టిందని, చంద్రబాబు నాయుడు త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. నియోజవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం దుర్మార్గం వ్యవహరిస్తుందని, చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ దేశ విదేశాల్లో ఎంతోమంది వ్యక్తులు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని, ప్రభుత్వం ఎప్పటికైనా కళ్ళు తెరిచి చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు విడుదల చేయాలని, నిజాయితీపరైన చంద్రబాబు నాయుడు ను అవినీతికి అనకొండైనా జగన్మోహన్ రెడ్డి జైల్లో బంధించి మానసికంగా హింసిస్తున్నారని, చంద్రబాబు నాయుడుకు జైల్లో సరైన సదుపాయాలు కల్పించడంలో, ఆయన ఆరోగ్య విషయంలో ఈ ప్రభుత్వం విఫలం చెందిందని, వెంటనే చంద్రబాబు నాయుడును కార్పొరేట్ హాస్పిటల్లో చూపించి సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. చంద్రబాబు నాయుడుకు మద్దతుగా శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే ఈ ప్రభుత్వం కావాలని కేసులు పెడుతుందని, త్వానికి త్వరలోనే ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పి టి సి నర్సింగరావు, గ్రామ శాఖ అధ్యక్షులు మేరుగు వెంకటరావు,సమ్మింగా లక్ష్మణ, మేరుగు మహేష్, చోడిపిల్లి యర్రయ్య తాత, కోవిరీ బంగారయ్య, ఉమ్మిడి కొండయ్య,యజ్జాల శ్రీ రామ్,సూరద నూకరాజు, మేరుగు తాతాజీ,ధోనీ నూకరాజు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు



# ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**విజయనగరం టౌన్, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరిచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ శిబిరంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య వివరాలను తెలుసుకొని నమోదు చేసుకుంటే మంచిదని సూచించారు. గురువారం జమ్ము పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలకు సిఫార్సు చేయాలని అక్కడున్న వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు ఎంతో మేలు చేకూరుస్తాయని అన్నారు. ప్రస్తుతం చేపడుతున్న వైద్య పరీక్షలు, మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో మంచి ఫలితాలను వస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ సచివాలయాల పరిధిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డా. సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జగనన్న చేదోడు పథకం

**క్రింద 16893 మంది లబ్దిదారుల ఖాతాకు రూ.16.89 కోట్లు జమ**



**విజయనగరం బ్యూరో, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** జగనన్న చేదోడు పథకం క్రింద కుల వృత్తులు చేసుకునే రజక, నాయీ బ్రాహ్మణులు, టైలర్లు వృత్తి వారలకు 4వ విడతగా ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జమ చేసారు. గురువారం జగనన్న చేదోడు రాష్ట్రస్థాయి కార్యక్రమం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో జరిగే బహిరంగ సభలో బటన్ నొక్కి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో నాల్గవ విడత ఆర్థిక సహాయాన్ని జమ చేసారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, బి.సి కార్పొరేషన్ ఈ.డి పెంటోజీ రావు, బిసి నాయకులు, లబ్ధిదా రులు పాల్గొని వీక్షించారు. జగన్న చేదోడు పథకం క్రింద దర్జీలు, రజకులు, నాయీ బ్రాహ్మణులకు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున జిల్లాలో 16893 మంది లబ్దిదారుల కు రు. 16.89 కోట్ల సహాయాన్ని ప్రభుత్వం వారి ఖాతా లకు నేరుగా జమ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్ర మం అనంత రం జిల్లా కలెక్టర్ చేతుల లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు.

# జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

**ఆరోగ్య శిబిరాలను పరిశీలించిన మంత్రి అమర్నాథ్**

**అనకాపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం అనకాపల్లి నియోజకవర్గం లోని తాళ్లపాలెం, కొత్తూరు, అనకాపల్లి పట్టణంలోని నెయ్యిల వీధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో ఆయన మాట్లాడారు. తాళ్లపాలెంలో ఈ ఒక్కరోజు 400 మందికి పైగా ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అలాగే కొత్తూరులో 255 మంది, నెయ్యల వీధిలో 113 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో ముఖ్యంగా కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ఎక్కువగా ఈ శిబిరాలకు వస్తున్నట్లు వైద్యులు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఈ శిబిరాలకి వచ్చిన కొద్ది మందిని ప్రత్యేక వైద్యులు పరీక్షించి అవసరమైన మందులను కూడా అందించారు. అలాగే ఈ వైద్య శిబిరంలో మిల్లెట్స్ తో తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. వీటిలో కొన్నింటిని మంత్రి అమర్నాథ్ రుచి చూశారు.

అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు నిర్వహించిన దాఖలాలు లేవని, ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇటువంటి శిబిరాలను ఏర్పాటు చేసి ఎంతోమందికి స్వస్థత చేకూరుస్తున్నారని చెప్పారు. ఈ శిబిరాలను గ్రామస్తులు,



పట్టణవాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సహాయం కోసం ఎంత ఖర్చైనా ప్రభుత్వం అందిస్తుందని అమర్నాథ్ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ కూడా ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఏ.హేమంత్, ఏపిఐఐసీ డబ్ల్యూసి చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసీపీ రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీ నర్సింహారావు, అనకాపల్లి నూకాంబిక దేవస్థాన చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఎంపిపి గొర్లి సూరిబాబు,వైఎస్సార్ సీపీ నాయకులు జాజుల రమేష్, శివ,కొరుకొండ రాఘవ, భీశెట్టి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# హజరత్ ఖాదర్ బాబా 127వ జన్మదినోత్సవం



**విజయనగరం టౌన్, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** సూఫీ మహా చక్రవర్తి హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ(ర.అ.) బాబా వారి 127 వ జన్మదిన వేడుకలు గురువారం బాబామెట్ట ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ లో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దర్బార్ నుంచి పకీర్ ఖవ్వాలి, మేళ తాళాలు మధ్య ఊరేగింపుగా ఖాదర్ బాబా దర్గా కి వెళ్లి, ఖాదర్ బాబా దర్గాలో బాబా వారికి చాదర్, సుగంధ తైలాలు సమర్పించి పూలాభిషేకం చేశారు. అనంతరం విశ్వశాంతి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుంచి వచ్చిన బాబా వారి భక్తుల కోసం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి(ఖలీల్ బాబు) ఆధ్వర్యంలో బాబా ప్రేమిక బృందం దర్బార్ లో మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు దర్గా లో ప్రత్యేక ప్రార్ధనలు చేసి బాబాకు చాదర్, సుగంధ తైలాలను సమర్పించుకున్నారు.

# ప్రతిపక్షాల గొంతు నొక్కేలా పాలన సాగుతోంది

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్




**అనకాపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను రాజకీయంగా ఎదుర్కోలేక కేసుల మీద కేసులు పెట్టి ఎన్నికల వరకు జైల్లోనే ఉంచాలని కుట్రలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలా పాలన సాగుతోందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు అన్నారు. స్థానిక రింగ్ రోడ్డు లోని టిడిపి పార్లమెంటు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అంతట సెక్షన్ 144 ,సబ్ డివిజన్లో పోలీస్ యాక్ట్ 30 ను ఉపయోగించి,తెలుగుదేశం పార్టీ, జనసేన ఇతర రాజకీయ పార్టీలను రాష్ట్రంలో తిరగనీయకుండా జగన్ రెడ్డి ప్రభుత్వం చూస్తుందని నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. శాంతియుత నిరసనలను అడ్డుకోవడానికి 144 సెక్షన్ ను ప్రయోగించడం చెల్లదని, నిరసనలు తెలపడం ప్రజాస్వామ్య బలమైన హక్కు ని నాగ జగదీష్ తెలిపారు. చంద్రబాబు అరెస్టు తరువాత రాష్ట్రంలో గాని, జిల్లాల్లో గాని హింసాత్మక సంఘటనలు జరగలేదని, అయినా సరే తెలుగుదేశం పార్టీ ర్యాలీలు, నిరసనలను అడ్డుకోవడానికి పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. ఇదిలా ఉండగా చంద్రబాబు నాయుడు అరెస్టుతో రాష్ట్రంవ్యాప్తంగా ఆందోళనలు ,నిరసనలు ఒక పక్క జరుగుచున్న మరోపక్క వైసీపీ ప్రభుత్వం దోపిడీలకు తెరలేపారని ఇసుకను ఎక్కడకక్కడ దోచుకుంటున్నారని, ఇసుక టెండర్ లో మస్కా కొట్టి తమకు కావలసిన వారికి పైరవీలు చేస్తున్నారని నాగజగదీష్ ఆరోపించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు డాక్టర్ కే.కే.వీ.ఏ నారాయణరావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి కడిమిశెట్టి నరసింగరావు, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఓ తాడు బొంగరం లేని పార్టీ

## జనసేన పార్టీ నాయకులు మర్రాపు సురేష్



**విజయనగరం, అక్టోబరు 19, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ గజపతినగరం నియోజకవర్గ నాయకులు శ్రీ మర్రాపు సురేష్ ఆధ్వర్యంలో పార్టీ గజపతినగరం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో గురువారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. మర్రాపు సురేష్ మాట్లాడుతూ ఎక్కడ చూసినా సమస్యలే ఎవరిని కదిలించిన కన్నీరే,జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అంధకారంలో కూరుకుపోయింది ,కోట్లు కొల్లగొట్టిన ముఖ్యమంత్రి ఏనాడైనా జేబు నుంచి రూపాయి తీసి ఇచ్చాడా? ఇలాంటి వ్యక్తి క్లాస్ వార్ గురించి మాట్లాడం హాస్యస్పదం, ఇంకో ఐదు నెలలే ,ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తి లేదు, శ్రీ పవన్ కళ్యాణ్ ఆలోచన, చంద్రబాబు అనుభవంతో కూడిన ప్రభుత్వమే వస్తుంది, హాఫ్ నాలెడ్జ్ ముఖ్యమంత్రితో రాష్ట్రానికి అపార నష్టం,సీఎం అనాలోచిత నిర్ణయాలతో వ్యవసాయ,పారిశ్రామిక రంగాలు కుదేలు, వ్యవసాయ రంగంపై వైసీపీ నిర్లక్ష్యానికి నిరసనగా టీడీపీతో కలిసి పోరాటం చేస్తాం,ఇన్ఫోసిస్ కార్యాలయం మీరే తీసుకొచ్చినట్లు బిల్డప్ ఎందుకు?ఆ సంస్థ తమ ఉత్తరాంధ్ర ఉద్యోగుల సౌలభ్యం కోసం కార్యాలయం ఏర్పాటు చేసింది,బొత్స టోఫెల్ టోపీ నిజమేనండీ, టోఫెల్ ఒప్పందం సీఎం కార్యాలయం పరిధిలోనే సాగింది,సంబంధిత మంత్రి బొత్సకు తెలియకుండా ఒప్పందం జరిగి ఉండొచ్చు,ఆయన 54 పేజీల ఒప్పందాన్ని చదివి వస్తే చర్చకు మేం సిద్ధం, ప్రజాధనం లూటీ విషయంలో వైసీపీ రూటే సపరేటు, జనసేన పూర్తి ఆధారాలతోనే మాట్లాడుతుంది,వైసీపీ ఓ తాడు బొంగరం లేని పార్టీ,ఆ పార్టీకి అధ్యక్షుడెవరో తెలీదు క్రియాశీలక సభ్యులూ లేరు, రేపు రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపుకు కార్యకర్తలు నాయకులు అందరు కలిసి పని చేయాలి అని అన్నారు,3వ విడత పల్లె పల్లెకు జనసేన కార్యక్రమం పై కార్యచరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు డా. రవికుమార్ మిడతాన,కలిగి పండు, ఆదినారాయణ, మహేష్ శ్రీను,గంట్యాడ మండలం బాలు యాదవ్, గణేష్, హేమసుందర్, లక్ష్మణ, చరణ్, అనిల్, జనసైనికులు పాల్గొన్నారు.

## 27వ తారీఖున గజపతినగరం నియోజకవర్గంలో

# బస్సు యాత్రను విజయవంతం చేయాలి



**బొండపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని గొట్లాం సత్య లేఔట్ లో గజపతినగరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బొత్స అప్పల నరసయ్య అధ్యక్షతన జరిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేసం గురువారం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ టీటీడీ చైర్మన్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి , రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ విజయనగరం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ శాసనమండలి సభ్యులు లెల్ల అప్పిరెడ్డి , డా పెనుమత్స సురేష్ బాబు ఇందుకూరి రఘురాజు నియోజకవర్గంలో గల జడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి ఎఫెక్ట్




**విజయనగరం బ్యూరో, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** సూర్య కథనానికి స్పందన లభించింది. గరివిడి మండలం, తోండ్రంగి రెవెన్యూలో సర్వే నంబర్ 236- 2 లో సుమారు ఎ. 4.80 సెంట్లు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని, దీన్ని గుర్ల మండలం,నాగళ్ళవలస కి చెందిన ఓ తెలుగుదేశం పార్టీ నేత, తన అనూయాయూలతో ఆక్రమించారని తెలుపుతూ బుధవారం "దర్జాగా కబ్జా" అను శీర్షికతో సూర్య దిన పత్రిక లో కథనం ప్రచురించడం జరిగింది. ఈ మేరకు గరివిడి మండల రెవెన్యూ అధికారులు స్పందించారు. గరివిడి తహసీల్దార్ తాడ్డి గోవింద్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది, ఆక్రమించిన భూమిపైకి వెళ్లి పరిశీలించారు. కబ్జా చేసిన భూమి ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. అనంతరం ఇది ప్రభుత్వ భూమి -ఆక్రమణదార్లు శిక్షార్హులు అని తెలియజేసే బ్యానర్లు పెట్టి ఫోటోలు తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా ఆక్రమించిన వారి వివరాలు పూర్తిస్థాయిలో సేకరించి వారిపై భూ ఆక్రమణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గోవింద్ వివరణ మేరకు, ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# జీతాలు ఇవ్వకుండా వర్కర్ల శ్రమ దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలి

**విజయనగరం టౌన్, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్ మొదలైన కాంట్రాక్టు వర్కర్ల కి సక్రమంగా జీతాలు, పిఎఫ్ డబ్బులు చెల్లించకుండా శ్రమని దోచుకు తింటున్న కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టీ తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల్లో అన్ని ఆసుపత్రిల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి 2 గంటల పాటు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టాలని యూనియన్ జిల్లా సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఉదయం విజయనగరంలో ప్రభుత్వ సర్వజన మరియు ఘోష ఆసుపత్రిలలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభించడానికి విచ్చేసిన ఏఐటియుసి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడుతూ హాస్పిటల్స్ లో ఉన్న పేషేంట్లకి ఇబ్బంది కలగకుండా, ప్రాణాలు లెక్కచేయకుండా ఆసుపత్రులను శుభ్రం చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, దగ్గరుండి ప్రతి పనిని పరిశీలిస్తున్న సూపర్వైజర్లుకి టి.వి.టి గ్రూప్ కాంట్రాక్టర్ 3 నెలలగా, ఆసుపత్రి కంటికి రెప్పలా కాపాడుతున్న సెక్యూరిటీ గార్డులకి 2 నెలల జీతాలు చెల్లించకుండ పస్తులు పెట్టీ వెట్టి చెక్కిరి చేయించుకుంటారా అని మండిపడ్డారు. ప్రభుత్వం వర్కర్ల జీవితాలను దళారీ వ్యవస్థ చేతుల్లో పెట్టేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాలు ఇవ్వనప్పుడల్లా రోడ్డెక్కి ధర్నాలు చేస్తేనే జీతాలు వేస్తారు లేకుంటే వారిని పండుగల్లో కూడా పస్థులు ఉంచుతారా అని ప్రశ్నించారు. జిల్లా ప్రభుత్వ సర్వజన, పి.హెచ్.సి, సి.హెచ్.సి, ఏరియా ఆసుపత్రలల్లో పనిచేశ్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు, సూపర్వైజర్లుకి ప్రభుత్వం జారీ చేసిన 549 జీవో ప్రకారం కాంట్రాక్ట్ వర్కర్స్ కి 16వేలు, సెక్యూరిటీ గార్డులకి జి.ఓ నెం. 43 ప్రకారం 12,433/- జీతాలు ప్రకటించిన ప్రభుత్వం వర్కర్స్ జీతభత్యాల విషయం తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాకు చెందిన టి.వి.టి గ్రూప్స్ అనే కాంట్రాక్టురుకి, భీమవరంలో ఉన్న స్కాట్ ల్యాండ్ గ్రూప్ కాంట్రాక్టరుకి అప్పగించడం అంటే దళారీ వ్యవస్థను ఎంతలా పోషిస్తున్నారో తేటతెల్లమవుతుందని అన్నారు. ఇలా దళారీ చేతుల్లో పెట్టడం వలన పెరిగిన వేతనాలు ఇవ్వకుండా, ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించకుండా వర్కర్స్ బ్రతుకులతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. శ్రమకి తగిన జీతం లేక, ప్రతి నెల జీతాలు అందకపోవడం వలన ప్రభుత్వాలు పెంచుతున్న ధరల భారాలను తట్టుకోలేక అప్పులపాలు అయ్యి వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంట్రాక్టరు మారిన తర్వాత 20 మాసాలు నుంచి పి ఎఫ్ ఎంత జమ అవుతుందో, ఈఎస్ఐ ఎంత కటింగ్ చేస్తున్నారో ఇంతవరకు ఫే స్లిప్పులు




ధ్వారా తెలియజేయకుండా నాటకాలాడుతూ తక్కువ వేతనాలు చూపిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. పెద్దాసుపత్రి నేడు మెడికల్ కాలేజి అయినందున వార్డులు పెరిగిడం వలన ఆసుపత్రిలో సరిపడా వర్కర్స్ నియమించకుండా తక్కువమంది వర్కర్స్ తో వెట్టిచాకిరీ చేయించుకుని ప్రభుత్వం జారీ చేసిన జీవో 549 ప్రకారం జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టరు కార్మికులందర్నీ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కరోనా సీజన్లో కూడా ఇల్లు, పిల్లల్ని వదిలి ప్రాణాలు పణంగా పెట్టి, కరోనా రోగులకు సేవ చేసి వర్కర్స్ అందరూ కరోనా బారిన పడిన వారిని కనీసం ఎవ్వరూ పట్టించుకోకపోగా ప్రభుత్వం మాత్రం వీరి పట్ల నిర్లక్ష్యం చూపుతుందన్నారు. ప్రభుత్వ పెద్దలు వెంటనే కలుగజేసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ అందరిని అప్కాశ్ లో చేర్చి ప్రతి నెలా జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్కర్స్ తో కాయాకల్పలాంటి పనులు చేయించుకుని అవార్డులు అధికారులకి, కష్టించి పని చేస్తున్న వర్కర్స్ కి వేధింపులు, ఆకలి మిగులుతుందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి తెలంగాణా లో ఉన్నా నల్లగొండ జిల్లా ఉన్న టివిటి గ్రూప్ కాంట్రాక్టర్ ను రప్పించి అధికారుల సమక్షంలో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి పెండింగ్ జీతాలు చెల్లించి, ప్రభుత్వం ఇచ్చిన జీవో ల ప్రకారం కాంట్రాక్టర్లు చేత జీతాలు, పి.ఎఫ్ డబ్బులు, ఈ.ఎస్.ఐ ఇప్పించి వర్కర్స్ సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేయలేని పక్షంలో రానున్న రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరంగా చేస్తామని హెచ్చరించారు. తరువాత జరగబోయే పరిస్థితులకి మీరే బాధ్యత వహించాల్సి వస్తుందని బుగత అశోక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## విశాఖ శారదాపీఠానికి మంత్రి కారుమూరి



విశాఖపట్నం, అక్టోబర్ 19 మేజర్‌న్యూస్:మంత్రి కారుమూరి నాగేశ్వరరావు గురువారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు. చంద్రమౌళీశ్వరుల దేవతార్చనకు హాజరై స్వాత్మానందేంద్ర స్వామి చేతులమీదుగా తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం స్వరూపానందేంద్ర స్వామిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు.

## నా భూమి నా దేశం - నేల తల్లికి వందనం .



విశాఖపట్నం, అక్టోబర్ 19 మేజర్‌న్యూస్:శ్రీ గాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ , రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ , ప్రకృతి చికిత్సలయం మహారాణిపేట ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శిష్టా లక్ష్మీనారాయణ ముందుగా వివిధ ప్రాంతాలలో , తులసి కోటలలో సేకరించిన మట్టి కలశాలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ సమరయోధులు, అమర జవానులు , త్యాగ ఫలితమే నేటి 76వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్నామని , ఆజాదిక అమృత్ మహోత్సవ్ ,-20 సదస్సులు , నా భూమి నా దేశం , నేల తల్లికి వందనం కార్యక్రమాలన్నీయు విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ శిష్టా శ్రీలక్ష్మి , ఎస్ మహేష్ , రాజీవ్ గాంధీ మానవసేవ జాతీయ అవార్డు గ్రహీత శ్రీ రూపాకుల రవికుమార్ , క్షీరాబ్ది దుతి , గేదెల శ్రీహరి , గౌరీ శంకర్ , ఏ మంగ , రమణ , బంగారమ్మ , కొండమ్మ మొదలగు వారు పాల్గొన్నారు

## నవంబర్ 25న 108మంది పీఠాధిపతులతో హిందూ ధర్మ కార్యక్రమాలు

### విరాట్ హిందూ సంఘ్ ప్రకటన



విశాఖపట్నం, అక్టోబర్ 19 మేజర్‌న్యూస్:( నవంబర్ 25న విశాఖలో 108మంది పీఠాధిపతులతో హిందూ ధర్మ పరిరక్షణకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్టు విరాట్ హిందూ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డీవస్ వర్మ తెలిపారు. ఏటా మాదిరే సాధుపుంగవులు, అఘోరాలతో పెద్దయెత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నగరంలో ఓ హోటల్ లో వారు మీడియాతో మాట్లాడారు. దేశంలో హిందూ ధర్మ వ్యవస్థ నిర్వీర్యమైపోతోందని, కట్టుబాట్లు కోల్పోతున్నామని, హిందూ సమాజ ఐక్యత కోసమే తాము పాటుపడుతున్నామని, కులమన్నది గడప వరకేనన్నారు. సమాజం, జాతిని కాపాడుకుందామని కోరారు. హిందూ సంస్కృతిని ప్రతిబింబించేలా భవిష్యత్తు కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కపిల్ అగర్వాల్, రాఘవేంద్ర మిత్రా తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే ఎపికి పట్టిన గ్రహణం వీడుతుంది: ఆడారి కిషోర్ కుమార్ తో నారా భువనేశ్వరి వెల్లడి

### సంఘీభావ మీట్ లో పోరాట విధానం వివరించిన ఆడారి కిషోర్ కుమార్

రాజమహేంద్ర వరం, అక్టోబర్ 19, 2023: ఆంధ్ర ప్రదేశ్ కు పట్టిన గ్రహణం అతి త్వరలోనే వీడుతుందని, తనతో సమావేశమైన ఆడారి కిషోర్ కుమార్ కు నారా భువనేశ్వరి తెలియ చేసారు.రానున్న కాలం ఆంధ్ర ప్రదేశ్ కు స్వర్ణయుగంగా రూపుదాలుస్తుందన్నారుబలవంతమైన పాలకులతో పోరాటం చేస్తున్న ఆమెకు సంఘీభావం తెలియ చేసేందుకు గురువారం విశాఖ నుంచి రాజమండ్రీ వెళ్లిన ఆడారి కిషోర్ కుమార్ పోరాట పటిమను ఆమె కొనియాడారుగల్లీ నుంచి ఢిల్లీ దాకా అందరి నోటా ఒక్కటే మాట సేవ్ డెమోక్రసీ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ అని చరిత్ర సృష్టించిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆడారి కిషోర్ కుమార్ ను నారా భువనేశ్వరి అభినందించారు. ఒక్క యువకుడు గల్లీ నుంచి ఢిల్లీ వరకూ వెళ్లి మరీ చంద్ర బాబు అక్రమ అరెస్ట్ కు నిరసన గా తెలిపిన సాహసోపేత దీక్ష అందరికీ స్ఫూర్తి అన్నారు. విమానంలో నిరసన తెలియ చేయడం అత్యంత సాహసం అన్నారుగతంలో చేసిన స్వేచ్ఛ భారత్ కార్యక్రమం , మిషన్ కర్షక దేవోభవ ప్రాజెక్ట్ కార్యక్రమాలు తెలిసాయన్నారు. ప్రస్తుతం చేస్తున్న డెమోక్రసీ ఇన్ డేంజర్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో అఖిల పక్ష పార్టీలను, యువత కు ప్రాధాన్యత ఇవ్వడం మంచి ఆలోచన అన్నారు.అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో తమకు మని ధైర్యాన్ని అందించేందుకు హిమాలయ యోగులు, పీఠాధిపతులు, పెద్దల ఆశీస్సులు కూడా లభించడం తమ అదృష్టం అన్నారు. ఆడారి కిషోర్ కుమార్ చేస్తున్న పోరాట స్ఫూర్తి గా తెలుగు దేశం పార్టీ యువత కు తగు సూచనలు అందించేలా చూస్తామన్నారు.అనంతరం ఆడారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ చంద్ర బాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా దేశ



రాజధాని ఢిల్లీలో తాము నెల రోజుల పాటు చేసిన నిరసనలో ఒకరోజు విజయ్ చౌక్ వద్ద శీర్షాసనం వేసి రాష్ట్రంలో పాలన రివర్స్ లో ఉందని తెలుపమన్నారు., జంతర్ మంతర్, ఏ పీ భవన్, ఇండియా గేట్ నుంచి ఎపి భవన్ వరకూ క్యాండిల్ ర్యాలీ , పార్లమెంట్ మీడియా పాయింట్ వద్ద నిరసనలు చేశామన్నారు. అక్రమ అరెస్ట్ పై భారత రాష్ట్ర పతి, ప్రధాన మంత్రి, హోమ్ మంత్రి, సోషల్ జస్టిస్ మంత్రి, కేంద్ర విజిలెన్స్ కమిషన్, జాతీయ మానవ హక్కుల సంఘానికి ప్రత్యక్షంగా ఫిర్యాదు చేశామన్నారు.ఈ సమావేశం లో తెలంగాణా టీడీపీ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## నవంబర్ 18న జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

### ఏజడ్పీ సీఈవో పి. శ్రీరామమూర్తి

విశాఖపట్నం, అక్టోబర్ 19 మేజర్‌న్యూస్:( నవంబర్ 18వ తేదీన ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో పి. శ్రీరామమూర్తి తెలిపారు. ఆ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒకటి నుంచి ఏడో స్థాయి సంఘం సమావేశాలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని వెల్లడించారు. ఈ మేరకు అన్ని శాఖల నుంచి ప్రగతి నివేదికలు కోరుతూ లేఖలు పంపించామని పేర్కొన్నారు. స్థాయి సంఘ సమావేశాల నిర్వహణకు అన్ని శాఖలు సంసిద్ధంగా ఉండాలని, సకాలంలో ప్రగతి నివేదికలు అందించాలని గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి 22 వరకు జిల్లాలో దేవులపల్లి అమర్ పర్యటన



విశాఖపట్టణం, విశాఖపట్నం, అక్టోబర్ 19 మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ పర్యటన ఉమ్మడి జిల్లాలో నాలుగు రోజుల పాటు జరగనుంది. గురువారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు జరిగే పర్యటనలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ క్రమంలో ఆయన గురువారం మధ్యాహ్నం విశాఖ చేరుకున్నారు. ఆయనకు సమాచార పౌర సంబంధాల శాఖ, ఉప సంచాలకులు, వి. మణిరామ్, ఇతర అధికారులు విశాఖ ఎయిర్ పోర్టులో పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు.తొలి రోజు పర్యటనలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. సంబంధిత శాఖల అధికారులతో సమావేశం అవుతారు. స్థానిక సర్క్యూట్ హౌసులో రాత్రికి బస చేస్తారు. రెండో రోజు అరకు చేరుకొని అక్కడ పర్యటన, కార్యక్రమాల అనంతరం మూడో రోజు అయిన 21న విశాఖ చేరుకుంటారు. 22వ తేదీ ఉదయం సింహాచలంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని, పూర్ణా మార్కెట్ సమీపంలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం విమాన మార్గం ద్వారా ఆయన హైదరాబాద్ చేరుకుంటారు

# భారత్‌లో అమెజాన్ సంచలనం

### పండగ షాపింగ్ లో 81శాతం మంది వినియోగదారుల మక్కువ

### విశాఖలో అనేక ఉత్పత్తులపై కస్టమర్ల ఆసక్తి



విశాఖపట్నం: భారత్ లో ఆన్ లైన్ రంగంలో అమెజాన్ సంచలనం సృష్టిస్తోంది. ఒక్క ఏపీలోనే తనకు 20వేల మంది విక్రేతలున్నట్టు అమెజాన్ ఇన్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ-కామర్స్ లో భాగంగా చిన్న విక్రేతల సౌలభ్యం కోసం 50వేల చదరపు అడుగుల్లో. రెండు సార్ట్ కేంద్రాలతో పాటు 110 డెలివరీ కేంద్రాల్ని ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేసింది. ఆన్ లైన్ విక్రయాల్లో భాగంగా సెల్లర్ సక్సెస్ సెంటర్లను కూడా కలిగి ఉన్నామని తెలిపింది. దేశంలో తమ తరపున నీల్సన్ సంస్థ ఓ అధ్యయనం నిర్వహించగా 81శాతం మంది వినియోగదారులు తమ వైపే చేస్తున్నట్టు తేల్చింది. ఈ-కామర్స్, పండగ షాపింగ్ లో దేశ వ్యాప్తంగా 5వేల కంటే ఎక్కువ ఉత్పత్తుల్ని విక్రయిస్తున్నట్టు పేర్కొంది. విశాఖలో పరిశీలిస్తే టెక్స్ టైల్స్, స్మార్ట్ ఫోన్, ఎలక్ట్రానిక్స్, కిరాణా, లెదర్ ఉత్పత్తులే అధికంగా బుక్ అవుతున్నాయని తెలిపింది. లక్ష ఉద్యోగాల్ని కల్పించామని చెప్పింది.

## శ్రీ భవాని అమ్మవారికి ఘనంగా సారె



వి మాడుగుల అక్టోబర్ 19 మేజర్‌న్యూస్ :మండలంలోని ఎం కోడూరు గ్రామంలో గురువారం మాల ధరించిన భవాని భక్తుల ఆధ్వర్యంలో శ్రీ భవాని మాతకు ఘనంగా సారె సమర్పించారు. శ్రీ భవాని మాత అమ్మవారికి ప్రీతిపాత్రమైన రకరకాలైన తీపి పదార్థాలతో చేసిన వంటకాలు, పండ్లు, పసుపు కుంకుమలను మాల ధరించిన భవాని భక్తులు ఆ పదార్థములను తలపై ధరించి, వేప కొమ్మలు, డబ్బులు వాయిద్యములు నడుమ గ్రామ పురవీధుల్లోకి ప్రవేశించగా గ్రామస్తులు రోడ్లన్నీ పసుపు నీటితో కడిగి భవాని భక్తులకు స్వాగతం పలికారు. సారే ఊరేగింపు అనంతరం గ్రామం మధ్యలో రావి చెట్టు వద్ద ఉన్న శ్రీ భవాని మాత అమ్మవారి కొలువుకు చేరుకొని తాము తీసుకొచ్చిన మధుర పదార్థములను ఫలాలను అమ్మవారికి మహా నైవేద్యంగా సమర్పించి భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో భవాని భక్తులతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు